## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:318 | శనివారం జూన్ 20, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పాఠశాలల్లోనే దేశ భవిష్యత్

## నాణ్యమైన విద్యతో పాటు వసతి సౌకర్యాలు





దేశ బవిష్యత్ పాఠశాలల్లోనే ఉందని గ్రహించి, అందుకు అనుగుణంగా తెలంగాణ విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్పోరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చి దిద్దుతున్నామని అన్నారు. పేదలు ఆత్మన్యూన తకు లోనుకకాకుండా వారి పిల్లలకు కూడా ప్రైవేట్ తరహా విద్యను అందిస్తున్నామని అన్నారు. అందుకోసం విద్యార్థులు ఆత్మగౌరవంతో పాఠశాలకు వెళ్లేందుకు ఎడ్యుకేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. విద్యపై నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని చెప్పారు. అందుకోసం విద్యాశాఖను తానే స్వయంగా నిర్వహిస్తున్నానని చెప్పారు. నగరంలోని ఎల్బీ స్టేడియంలో యంగ్ ఇండియా ఎడ్యుకేషన్ కిట్ల పంపిణీని గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో కలిసి సీఎం ప్రారంభించారు. గురుకుల పాఠశాల విద్యార్థులకు 22 వస్తువులతో కిట్లు అందించారు. వసతి గృహ విద్యార్థులకు 10, పాఠశాల విద్యార్థులకు 7 వస్తువులతో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ భాషా ప్రయుక్తరాష్ట్రంగానో, పాలనా సౌలభ్యం కోసమో ఏర్పడింది కాదని ఈసందర్భంగా అన్నారు. 60 ఏళ్ల సుదీర్ఘ పోరాటం, విద్యార్థుల ఆత్మబలిదానాలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైంది. తెలంగాణ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు, ఉపాధి కోసం ఎంతోమంది త్యాగాలు చేశారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లో ఉంది.. వాటిని పునరుద్ధరించాలన్నదే తన సంకల్పమని అన్నారు. విద్యాశాఖను గతంలో విధ్వంసం చేశారు. గత పాలకుల అరాచకంతో రాష్ట్రానికి వందేళ్ల నష్టం జరిగింది. తెలంగాణ ఎడ్యుకేషన్ పాలసీ రూపొందించి ప్రక్షాళన చేపట్టాం అని వివరించారు. విధ్వంసమైన విద్యాశాఖను వికాసం వైపు నడిపించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికోసం బడ్జెట్‌లో 8.5 శాతం నిధులు కేటాయించాం. వెనుకబడిన తరగతుల విద్యార్థుల కోసం రూ.26,600 కోట్లు ఖర్చు చేస్తున్నాం. వీటిని భావితరాల భవిష్యత్తును నిర్ణయించే పెట్టుబడులుగా భావిస్తున్నాం. ఆరుట్లలోని తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో నో అడ్మిషన్ బోర్డు పెట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో ఇలా బోర్డు పెట్టే పరిస్థితి వస్తుందని ఎవరూ ఊహించి ఉండరని అన్నారు. ఉద్యోగులకు జీతాల మాదిరిగానే ప్రతినెలా ఒకటో తేదీన విద్యార్థులకు కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. గతంలో హాస్టల్ విద్యార్థులకు ఈ ఛార్జీలు పెంచలేదని, తాము అధికారంలోకి వచ్చాక పెంచామని అన్నారు. ఈ కార్యక్రమంలో గవర్నర్‌తో పాటు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

- తెలంగాణలో విద్యావిధానంలో విప్లవాత్మక మార్పులు
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ది
- విద్యార్థులకు యంగ్ ఇండియా స్కూల్ కిట్స్ అందచేత
- విద్యామంత్రిగా తానే నిరంతర పర్యవేక్షణ
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

# సీఎం చంద్రబాబును కలిసిన బాధిత తల్లి విజయలక్ష్మి

- కుమారుడి అదృశ్యంపై విచారణకు వినతి
- బాధిత తల్లికి ధైర్యం చెప్పిన ముఖ్యమంత్రి
- నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ
- విజయలక్ష్మి నుంచి వివరాలు సేకరించిన సీఎం
- న్యాయం జరుగుతుందని బాధితురాలి విశ్వాసం



**అమరావతి, జూన్ 19 :** విజయవాడ కృష్ణలంకకు చెందిన గాదె సాయి కృష్ణ తల్లి విజయలక్ష్మి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సీఎం క్యాంపు కార్యాలయంలో కలిశారు. తన కుమారుడి అదృశ్యం ఘటనపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలని ఈ సందర్భంగా ఆమె ముఖ్యమంత్రిని కోరారు.

2లో..

# భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

## రాష్ట్రంలో దశల వారీగా భూముల రీసర్వే



వివరాలు 2 లో..

- వచ్చేనెల నుంచి తొలిదశలో 2240 గ్రామాల్లో ప్రారంభం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

భూ సమస్యలు, భూవివాదాలు లేని తెలంగాణను నిర్మించాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో భూ సర్వే నిర్వహించాలని కీలక నిర్ణయం తీసుకుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.
రాష్ట్ర వ్యాప్తంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని వచ్చే నెల నుంచి దశల వారీగా ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు.



## సమాచార శాఖ జాయింట్ డైరెక్టర గా వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

- విజయవాడ కమిషనరేట్‌లో పదవీ బాధ్యతలు
- సంచాలకులు విశ్వనాథన్‌ను కలిసిన జేడీ
- ప్రభుత్వ పథకాల విస్తృత ప్రచారానికి కృషి
- 39 ఏళ్లుగా సమాచార శాఖలో సేవలు
- ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకున్న అధికారి

2లో

# నియోజకవర్గంలో .. "దత్తత తీసుకున్న గ్రామాలు"..

## ఎలా ఉన్నాయి సారు..!!

- ఫౌండేషన్ తరపున దత్తత గ్రామాలలో ఎన్ని వాటర్ ప్లాంట్స్ పెట్టించారు గ్రామాల అభివృద్ధి జరిగాయా...?
- ఏ గ్రామంలో ఎంత అభివృద్ధి చేశారు..?
- ప్రజలకు ఏ సమస్యలు తీర్చారో...?
- ఆ గ్రామాల్ని ఎన్ని పర్యాయాలు.. ఎన్ని తూర్లు సందర్శించి ప్రజలతో మమేకమై కలిశారో...?
- సొంత నిధులతో ఎంత ఖర్చు చేసి ఫౌండేషన్ తరపున సమస్యలు తీర్చారు చెప్పండి సారు...?





వివరాలు 2 లో..

## సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమే: మంత్రి నారా లోకేశ్



కోల్‌కతా పర్యటనలో భాగంగా ఏపీ మంత్రి నారా లోకేశ్ ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్లీనరీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. ఏపీలో పెట్టుబడులకు అవకాశాలు అంశంపై మంత్రి ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు కొదవేమీ లేదన్నారు. విరివిగా పరిశ్రమలు వస్తే ఉపాధి అవకాశాలు మరింతగా పెరుగుతాయన్నారు. సమర్థ నాయకుడు ఉంటే ఏదైనా సాధ్యమని ప్రధాని మోదీ నిరూపిస్తున్నారన్నారు.

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

- మాఫియా నాయకుడిగా రేవంత్ వ్యవహార శైలి
- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పాలన సాగిస్తున్నారు
- మల్కాజిగిరి కార్యకర్తల సమావేశంలో కెటిఆర్ విమర్శలు



2లో

# 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

- ప్రస్తుత కొనుగోలు వ్యవస్థ కొనసాగుతుంది.
- ఎస్‌హెచ్‌జీలు, పీఏసీఎస్‌ల పాత్ర యథాతథం
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



వివరాలు 2 లో..

## ప్రకాశం జిల్లాలో నలుగురు, శ్రీకాకుళం జిల్లాలో ముగ్గురు బలవన్మరణం



2లో

# సంపాదకీయం

## ఆర్థిక వివేకం లేని అధికార లాలస

ఇప్పటికి కనీసం ఒక ఏడాది కాలంగా భారత ఆర్థిక వ్యవస్థ పరిస్థితి ఆరోగ్యకరంగా లేదు. రూపాయి విలువ బాగా పడిపోయింది, దేశం నుంచి పెట్టుబడి తరలిపోతోంది. దేశీయ ప్రైవేట్ మదుపులు వెనుకబడ్డాయి. వినియోగ డిమాండ్ తగ్గిపోయింది. వస్తూత్పత్తి రంగం స్తబ్ధమయింది. సంపన్నులు, అంతగా సంపన్నులు కాని వారి మధ్య ఆర్థిక వ్యత్యాసాలు వేగంగా పెరుగుతున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) కారణంగా అగ్రగామి ఐటీ కంపెనీల షేర్ల విలువలు పడిపోతున్నాయి. ఈ బహువిధ సమస్యలన్నిటినీ మార్కెట్ మూడ్ ప్రతిబింబిస్తోంది. ప్రధాన సూచీలు అన్నీ రెండు సంవత్సరాల క్రితం ఎక్కడ ఉన్నాయో ఇప్పుడూ అక్కడే ఉన్నాయి.

దేశ ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న సమస్యల తీవ్రతను అంగీకరించి వాటిని అధిగమించేందుకు అవసరమైన సంస్కరణలకు సత్వరమే శ్రీకారం చుట్టాలని మోదీ ప్రభుత్వానికి పలువురు ఆర్థికవేత్తలు విజ్ఞప్తి చేస్తున్నారు. జాతీయ దినపత్రికలలో ఈ విషయమై వారు వ్యాసాలు రాస్తున్నారు. ఇరాన్‌పై అమెరికా యుద్ధం ప్రారంభమైన తరువాత ఆ వ్యాసాలు దాదాపు ప్రతి రోజూ ప్రచురితమవుతున్నాయి. గ్యాస్, ఎరువులు, ఇతర సరుకుల మార్కెట్లపై యుద్ధం ప్రతికూల ప్రభావం చూపుతోంది. యుద్ధం కారణంగా గల్ఫ్ దేశాలలోని ప్రవాస భారతీయులు స్వదేశానికి పంపించే నిధులు తగ్గిపోయాయి. తత్ఫలితంగా మన విదేశీ మారకద్రవ్య నిల్వలు మరింతగా తగ్గిపోయాయి.

కస్టమ్స్ అధికారులు, పన్ను వసూళ్ల యంత్రాంగంతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించేలా చేయడంతో సహా పలు సంస్కరణ చర్యలను ఆర్థికవేత్తలు సూచిస్తున్నారు. ఆరోగ్య భద్రత, విద్యపై మరింత ఎక్కువగా ఖర్చు చేయాలని, శ్రమ సాంద్ర వస్తూత్పత్తి రంగాన్ని ప్రోత్సహించాలని, మదుపుదారులకు సమానావకాశాలు సృష్టించాలని, తమకు ప్రీతిపాత్రులైన పెట్టుబడిదారులు మాత్రమే అత్యధిక ప్రాజెక్టులను స్వాయత్తం చేసుకోకుండా నిరోధించాలని, ఎరువుల, విద్యుత్ సబ్సిడీలను తగ్గించాలని, బీజేపీయేతర పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై వివక్షకు స్వస్తి చెప్పాలని, ఆర్థిక వ్యవహారాల సంబంధిత మంత్రిత్వ శాఖలలో అత్యున్నత బాధ్యతల్లో ఉండి తమ విధ్యుక్త ధర్మాలను సమర్థంగా నిర్వహించని రాజకీయవేత్తలు, అధికారుల స్థానంలో బాగా సమర్థులైన, దీక్షాదక్షతలు ఉన్న వారిని నియమించాలని కూడా ఆర్థికవేత్తలు స్పష్టంగా సూచిస్తున్నారు.

మన ప్రముఖ ఆర్థికవేత్తల సిఫారసులు కుల మతాలు, జెండర్, ప్రాంతాలు, రాజకీయ విశ్వాసాలకు అతీతంగా సమస్త భారతీయులకు సంక్షేమం, ఆర్థిక భద్రతను పెంపొందించడమే లక్ష్యంగా ఉన్నాయనడంలో సందేహం లేదు. వారి సూచనలకు అదనంగా నేనూ నా సొంత సూచన ఒకటి చేయదలిచాను: ఎల్లెడలా వాయు, నీటి కాలుష్యాన్ని పెంపొందిస్తూ నేల సారాన్ని క్షీణింపజేస్తున్న, అడవులను నిర్మూలిస్తున్న పర్యావరణ విధ్వంసాన్ని అరికట్టాలి.

## నియోజకవర్గంలో .. "దత్తత తీసుకున్న గ్రామాలు"..

మొదటిపేజీ తరువాయి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్ జూన్ 19 జన సముద్రం న్యూస్**

తిరుపతి జిల్లా,రైల్వే కోడూరు నియోజకవర్గంలో స్థానిక ఎలక్షన్స్ కు మునుపు .ప్రస్తుత రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి అయిన రూపానంద్ రెడ్డి. పలుచోట్ల గ్రామాలను దత్తతకు తీసుకుంటున్నాను .

మీ గ్రామంలో ఉన్న సమస్యలను వెనువెంటనే నెరవేరుస్తాను. అని వాగ్దానాలు చేసి. ప్రభుత్వం తరఫున నిధులతో గాని... లేదా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా తన సొంత నిధులతో గాని, త్వరితగతిన అభివృద్ధి చేస్తాను .మీ గ్రామ ఉ ప్రభుత్వ సంబంధమైన సమస్యలు ఉంటే వాటిని నేను దగ్గరుండి స్వయాన నేనే పరిష్కరిస్తాను .అని వాగ్దానం చేయడం జరిగింది. మరి ఆ విషయం ఏ ఏ గ్రామాలలో ఎంత అభివృద్ధి చేశారు ? ఏమి పనులు చేశారు ? ప్రజలకు ఏమి సమస్యలు తీర్చారో !!!ఆ గ్రామాలను ఎన్ని పర్యాయాలు వెళ్లి సందర్శించి!!

ప్రజలతో మమేకమై కలిశారో... !!

సొంత నిధులు ఎంత ఖర్చు చేసి ఏ సమస్యలు తీర్చారూ... వివరణ ఇవ్వాలని ఆయా గ్రామాల ప్రజలు బజారులో గుసగుసలాడుకుంటూ ఉన్నారు... ఎలక్షన్స్ కు ముందు రూపానంద రెడ్డి మరియు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వారి విజయానికి తోడ్పడి అహర్నిశలు కృషి చేసిన ఏ ఒక్క కార్యకర్తని పట్టించుకున్న పాపాన పోలేదని.

ప్రతి కార్యకర్త అసంతృప్తితో దుఃఖంతో బాధపడుతున్నారు... మేము పార్టీల మారలేము మమ్మల్ని పట్టించుకునే నాధుడు లేడు, ఏ నాయకుడు వచ్చినా మేము తెలుగుదేశం లోనే ఉండవలసి వస్తుంది..!! నాయకులు ఎందరో పార్టీలు మారవచ్చు... కానీ కార్యకర్త మారలేడు గనుక మారలేదు.

గతంలో మూడు పర్యాయాలు వైసిపి అధికారంలో ఉన్న తెలుగుదేశం కార్యకర్తలు బాధపడవలసి వచ్చింది. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అధికారంలో ఉన్నా కూడా బాధపడవలసిన దుస్థితి తెలుగుదేశం కార్యకర్తలకు ఏర్పడిందని కన్నీరు మున్నీరుగా బాధపడుతూ ఉన్నారు....!!!

కార్యకర్తల యొక్క యోగ క్షేమాలు కనీస ప్రభుత్వ అవసరాలు చూసే నాధుడు లేడు... గతంలో ఒకరు కాకన్నా ఒకరు పలికేవారు... ప్రస్తుతం ఒక్కరే ఉన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు లోకల్ నాయకులు అధికారంలో ఉన్న వారు మాత్రమే .వారిని అనుసరించాలని చెప్పారు. వారి విధివిధానాలు సరిగా లేనప్పుడు .

మేము ఏ దేవుడికి చెప్పుకోవాలి .

మా సమస్యలను. అని అసంతృప్తి వ్యక్తం తెలియజేస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దగ్గరికి వెళితే నిర్లక్ష్యం చేసి లోకల్ నాయకులు చెప్పాలి అంటున్నారు. మాకెవరూ పలికే దిక్కులేదు .

అని సాధారణ కార్యకర్తల దగ్గర నుంచి నికార్సైన కార్యకర్తలు అసంతృప్తితో బాధపడుతున్నారు... ఒక్క కుటుంబం వ్యక్తులు మాత్రమే నాయకులమని. మేము చెప్పిందే ప్రభుత్వాధికారులు చేయాలని వారి వాదన. ప్రస్తుత తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కు. ప్రస్తుత జనసేన ఎమ్మెల్యేకి ప్రజల సమస్యలను అరవ శ్రీధర్ దృష్టికి తీసుకు వెళ్లిన... అమ్మకు చెప్పండి అయ్యకు చెప్పండి అని చెప్పటం జరుగుతుంది. అమ్మ .అయ్యా. ఏమో పలకరు ..... వారు కమిటీ వారికి తప్ప.....!!!

(అంతర్గతంగా వైసిపి వాళ్లకు మాత్రమే పనులు జరుగుతాయి)

ఇతరులతో మాకు పని లేదన్నట్లు వ్యవహరిస్తూ ఉన్నారు. ఇది సబబు కాదు .రాబోయే స్థానిక ఎలక్షన్లలో...!!! సరైన గుణపాఠం చెప్పాలని కార్యకర్తలు ఒక్కటై ఉన్నారు .... ప్రస్తుత ఇన్చార్జి వారి అజెండా రాబోయే స్థానిక ఎలక్షన్లలో డబ్బుతో కొనవచ్చు అని అంచనాల్లో ఉన్నారు.

అంచనాలు బద్దలవుతాయి... బూత్ సెక్షన్లో ఏజెంట్లను ఏర్పాటుచేసి పెట్టుకునే స్థాయిని కూడా పోగొట్టుకున్నారు.

అని కార్యకర్తలు గుసగుసలాడుకుంటూ ఉన్నారు.

అందరినీ డబ్బులతో కొనలేము...

అది జగమెరిగిన సత్యము .

నగ్న సత్యము.కూడా...

కావున ఇప్పటికైనా గతంలో పార్టీని కాపాడిన వాళ్ళు, ప్రస్తుతమీ విజయానికి తోడ్పడిన ప్రతి కార్యకర్తకు విలువనిచ్చి హక్కుగ చేర్చుకునే విధానాలతో ముందుకు వస్తే తప్ప......

లేకపోతే ... తెలుగుదేశం పార్టీని నియోజకవర్గ స్థాయిలో కాపాడే దిక్కులేదు....స్థానిక ఎలక్షన్లలో కార్యకర్తల దుఃఖం ఏంటో సవి చూడవలసి వస్తుంది.... అని కార్యకర్తలు వాపోతున్నారు.

ఈ విధమైనటువంటి భావనతో సామాజికవేత్తలు సమాజ హితం కోరే వ్యక్తులు భావనను తెలియజేస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు గారు సుపరి పరిపాలన అందిస్తూ ఉన్నారు . కానీ నియోజకవర్గంలో కార్యకర్తల కన్నీరు మున్నీరై ఉన్నారు .ఇది వారి యదార్థం ఇది ప్రజల మాట....!!! అంటూ నియోజకవర్గం లోని ఎన్డీఏ కూటమి అభిమానులు కార్యకర్తలు చెప్పుకొనుచున్నారని అక్కడక్కడ వినికిడి...

## ఎన్నికల హామీలను విస్మరించిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి

రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పి, మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. మల్కాజ్‌గిరి నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రభుత్వాన్ని ఒక మాఫియాతో పోల్చారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులవుతున్నా ఇచ్చిన గ్యారంటీల ఊసే లేదు. దీనిపై ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తే అర్థమైన తిట్లు తిడుతున్నారు. వంద రోజుల్లో పిల్లలు పుడతారా అంటూ వింత మాటలు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌ను తిట్టుకుంటూ తిరిగితే చాలు, పాలన చేయనక్కర్లేదు అనే చందాన సీఎం వ్యవహార శైలి ఉందని విమర్శించారు. గత ప్రభుత్వం చేసిన పనులకు రిబ్బన్లు కట్ చేయడానికే సీఎం తన జేబులో కత్తెర పెట్టుకుని తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర అభివృద్ధి శూన్యమైందని, కేవలం అప్పులే పెరిగిపోయాయని కేటీఆర్ ఆరోపించారు. ఈ కొద్ది కాలంలోనే ప్రభుత్వం దాదాపు 4 లక్షల కోట్ల రూపాయల అప్పు చేసిందని పేర్కొన్నారు. హైదరాబాద్ నగరంలో పేదలకు ఒక్క ఇల్లు కూడా కట్టి ఇవ్వలేదు గాని, 'హైడ్రా' పేరుతో ఉన్న ఇళ్లను మాత్రం నిర్దాక్షిణ్యంగా కూల్చుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులను 'దండుపాళ్యం ముఠా'తో పోల్చిన ఆయన, ఈ ప్రభుత్వాన్ని ఒక మాఫియా నడుపుతోందని, ఆ మాఫియాలో రేవంత్ రెడ్డి ఒక చిల్ల నాయకుడు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో రైతుల పరిస్థితి మరీ దారుణంగా తయారైందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు చేయడానికి ప్రభుత్వం దగ్గర గోనెసంచులు కూడా లేవని, ఆ సంచులన్నీ ఢిల్లీకి పోతున్నాయని విమర్శించారు. రైతులకు ఇవ్వాల్సిన 'రైతుబంధు' డబ్బు బంద్ అయిపోయిందని, ఆ పైసలన్నీ రాహుల్ గాంధీ ఖాతాలో 'టింగ్ టింగ్' అని పడుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం పరిస్థితి ఎంత దారుణంగా ఉందంటే, రైతులు ధాన్యం కుప్పలపైనే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పాలనలో ప్రజలకు మంచి, చెడు ఏంటో పూర్తిగా అర్థమైందన్న కేటీఆర్, కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలంతా కథానాయకులు కావాలని పిలుపునిచ్చారు. మల్కాజ్‌గిరి ప్రజలు , బిఆర్ఎస్ కార్యకర్తలు ఎటువంటి రౌడీలు, గుండాలకు భయపడాల్సిన అవసరం లేదని, పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పరంగా నిలబడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## ప్రకాశం జిల్లాలో నలుగురు, శ్రీకాకుళం జిల్లాలో ముగ్గురు బలవన్మరణం

మొదటిపేజీ తరువాయి

క్షణికావేశంలో కుటుంబాలు చిన్నాభిన్నమవుతున్నాయి. కుటుంబ కలహాలతో బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. తల్లిదండ్రులతో పాటు ముక్కుపచ్చలారని చిన్నారులను కూడా చిదిమేస్తున్నారు.

**ప్రకాశం జిల్లాలో నలుగురు**

చీమకుర్తి మండలం అగ్రహారం గ్రామంలో దారుణం జరిగింది. ఎకుల సుధాకర్ (35) తన ముగ్గురు పిల్లలను చంపేసి.. ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భార్య కాపురానికి రావడం లేదని తీవ్ర మనస్తాపానికి గురైన సుధాకర్ తన కుమార్తెలు గోపిక (13), పూజిత (11), లోకిత శ్రీ(8)కి విషమిచ్చాడు. ముగ్గురూ చనిపోయిన తర్వాత గ్రామ శివారులోని పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**శ్రీకాకుళం జిల్లాలో మరో దారుణం..**

ఓ మహిళ తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కిందపడి బలవన్మరణానికి పాల్పడింది. ఏం కష్టమొచ్చిందో ఏమో.. ఇవాళ తెల్లవారుజామున పలాస–తాళభద్ర మధ్య రైలు పట్టాలపై ముగ్గురి మృతదేహాలను స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 20 ప్రాంతాల్లో ఆధునిక ధాన్య సైలోలు

మొదటిపేజీ తరువాయి



రాష్ట్రంలో ధాన్యం నిల్వ వ్యవస్థను మరింత శాస్త్రీయంగా, ఆధునికంగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో 20 ప్రాంతాల్లో అత్యాధునిక సైలోల ఏర్పాటుపై ప్రభుత్వం పరిశీలన చేస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో శుక్రవారం ధాన్య నిల్వ, రవాణా రంగానికి చెందిన ప్రముఖ సంస్థల ప్రతినిధులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో వరి ఉత్పత్తి, ధాన్యం కొనుగోళ్లు ప్రతి ఏడాది పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిల్వ సామర్థ్యాలను కూడా పెంచాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. అందులో భాగంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన సైలోల ఏర్పాటును ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. ప్రారంభ దశలో 50 వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో సైలోల నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేసే అవకాశాలను అధ్యయనం చేస్తున్నామని చెప్పారు.

సైలోలు ప్రస్తుతం అమలులో ఉన్న ధాన్యం కొనుగోలు, నిల్వ వ్యవస్థలకు ప్రత్యామ్నాయం కాదని, వాటికి అనుబంధంగా పనిచేసే ఆధునిక మౌలిక వసతులుగా ఉపయోగపడతాయని స్పష్టం చేశారు.'తెలంగాణలో రైతుల నుంచి ధాన్యం కొనుగోళ్లలో స్వయం సహాయక సంఘాలు, ఐకేపీ కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. భవిష్యత్తులో కూడా వారి పాత్ర కొనసాగుతుంది. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రస్తుత కొనుగోలు వ్యవస్థను కొనసాగిస్తూనే ఆధునిక సాంకేతికతను అనుసంధానం చేస్తాం' అని మంత్రి తెలిపారు. పంట కోతల అనంతరం నిల్వ నష్టాలను తగ్గించడం, ధాన్యం నాణ్యతను పరిరక్షించడం, రవాణా వ్యవస్థను వేగవంతం చేయడం, సరఫరా గొలుసును మరింత సమర్థవంతంగా మార్చడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. సమావేశంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులు ఆధునిక సైలోల ద్వారా ధాన్యం స్వీకరణ నుంచి నిల్వ, రవాణా వరకు మొత్తం ప్రక్రియను ఆటోమేటెడ్ పద్ధతిలో నిర్వహించవచ్చని వివరించారు. డిజిటల్ నాణ్యత పరీక్షలు, యాంత్రిక అన్‌లోడింగ్, సెన్సార్ ఆధారిత పర్యవేక్షణ, శాస్త్రీయ నిల్వ విధానాల ద్వారా ధాన్య నాణ్యతను దీర్ఘకాలం కాపాడవచ్చని తెలిపారు. ÷రస్తుతం కొనుగోలు కేంద్రాలు, నిల్వ కేంద్రాల వద్ద ఎదురవుతున్న కార్మికుల కొరత, రవాణా ఆలస్యం వంటి సమస్యలకు కూడా ఈ వ్యవస్థ సమర్థవంతమైన పరిష్కారం చూపగలదని మంత్రి అభిప్రాయపడ్డారు. ఓ÷ల్వే అనుసంధానంతో కూడిన ఆధునిక లాజిస్టిక్స్ వ్యవస్థ ద్వారా ధాన్యాన్ని రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు, దేశవ్యాప్తంగా వినియోగ కేంద్రాలకు వేగంగా తరలించే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రధాన వరి ఉత్పత్తి జిల్లాల్లో సైలోల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలు, నిల్వ సామర్థ్యాలు, పెట్టుబడి వ్యయం, అమలు విధానాలపై సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని మంత్రి సంబంధిత సంస్థలను ఆదేశించారు.

'ధాన్యం కొనుగోలు, నిల్వ, రవాణా, పంపిణీ వ్యవస్థలను మరింత బలోపేతం చేసి రైతులకు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడం ప్రభుత్వ లక్ష్యం. సాంకేతికతను వినియోగిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాం' అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

## సీఎం చంద్రబాబును కలిసిన బాధిత తల్లి విజయలక్ష్మి

మొదటిపేజీ తరువాయి

**ముఖ్యమంత్రి హామీ**

బాధిత తల్లి విజయలక్ష్మితో మాట్లాడి మొత్తం ఘటనపై ముఖ్యమంత్రి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు ధైర్యం చెప్పిన సీఎం, ఘటనపై నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపిస్తామని హామీ ఇచ్చారు.

**బాధితురాలి సంతృప్తి**

తన కుటుంబానికి తప్పకుండా న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడంపై విజయలక్ష్మి సంతృప్తి వ్యక్తం చేశారు. సమగ్ర విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చూస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, ముఖ్యమంత్రిని కలిసిన తర్వాత తమకు న్యాయం జరుగుతుందనే విశ్వాసం కలిగిందని ఆమె తెలిపారు.

## సమాచార శాఖ జాయింట్ డైరెక్టర్ గా వెంకటేశ్వర ప్రసాద్ బాధ్యతల స్వీకరణ

మొదటిపేజీ తరువాయి

**విజయవాడ, జూన్ 19 :**

సమాచార పౌర సంబంధాల శాఖ విజయవాడ కమిషనరేట్‌లో శుక్రవారం ఉదయం జాయింట్ డైరెక్టర్‌గా మున్నుడి వెంకటేశ్వర ప్రసాద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ మున్నుడి వెంకటేశ్వర ప్రసాద్‌కు శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు.

**లక్ష్యాల సాధనకు కృషి**

ఈ సందర్భంగా మున్నుడి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, సంచాలకులు కె.ఎస్. విశ్వనాథన్ మార్గనిర్దేశంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు మరియు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా సమర్థవంతమైన ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

**దీర్ఘకాలిక సేవలు**

మున్నుడి వెంకటేశ్వర ప్రసాద్ 1987 జూన్ 2న సమాచార పౌర సంబంధాల శాఖలో చేరారు. గత 39 సంవత్సరాలుగా ఈ శాఖలో వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తూ కడప, చిత్తూరు, అనంతపురం, ఖమ్మం, ప్రకాశం, నెల్లూరు, విజయవాడ, కృష్ణ జిల్లాల్లో సేవలందించారు.

**ఉన్నతాధికారుల ప్రశంసలు**

ఆయా జిల్లాల్లో విధులు నిర్వహించిన సమయంలో జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారుల ప్రశంసలు అందుకొని సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు పొందారు.

## భూవివాదాలు లేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

శుక్రవారం నాడు రెవెన్యూ అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు మాట్లాడుతూ రాష్ట్రంలో మొత్తం 10,954 రెవెన్యూ గ్రామాలుండగా తొలి దశలో హైదరాబాద్ మినహా మిగిలిన 32 జిల్లాల నుంచి 70 గ్రామాల చొప్పున మొత్తం 2240 గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూమి రైతుకు కేవలం ఆస్తి మాత్రమే కాదని.. అది అతని జీవనాధారమని ప్రతి అంగుళం భూమికి స్పష్టమైన హద్దులు, ప్రతి సర్వే నంబర్‌కు భూధార్, ప్రతి రైతుకు భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణను భూ వివాదాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ఈ రీ-సర్వే కార్యక్రమం చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. రాష్ట్రంలో ఇప్పటికీ అనేక ప్రాంతాల్లో 1936 నాటి నిజాం కాలం సర్వే రికార్డులే ప్రధాన ఆధారంగా ఉన్నాయని, కాలక్రమేణా భూముల విభజనలు, ఉపసంఖ్యలు పెరగడం, పట్టణీకరణ విస్తరించడం, పరిపాలనా సరిహద్దులు మారడం వల్ల అనేక ప్రాంతాల్లో భూముల అసలు హద్దులపై స్పష్టత లేకుండా పోయిందన్నారు. ఈ పరిస్థితులకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ప్రభుత్వం సమగ్ర రీ-సర్వే చేపడుతోందని తెలిపారు. భూ వివాదాల పరిష్కారంలో భాగంగా రాష్ట్రంలో నిజాం కాలం నుంచి నక్షాలు లేని 378 గ్రామాలను గుర్తించామని, వాటిలో ఇప్పటికే 5 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి భూధార్ నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. మిగిలిన 373 గ్రామాల్లో కూడా రోవర్స్ వంటి ఆధునిక సాంకేతికతతో సర్వే పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు పూర్తిగా స్వస్తి చెబుతున్నామని మంత్రి తెలిపారు. డీజీపీఎస్, రోవర్స్, జీఐఎస్, క్యూజీఐఎస్ వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ శాస్త్రీయ పద్ధతిలో భూముల సర్వే నిర్వహించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 411 రోవర్స్ కొనుగోలు చేయగా, త్వరలో మరో 400 రోవర్స్ కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూకమతానికి ఖచ్చితమైన హద్దులను నిర్ణయించి, ప్రతి సర్వే నంబర్‌కు ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. ఆధార్ తరహాలో ప్రతి భూమికి ప్రత్యేక గుర్తింపుగా భూధార్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. డీజీపీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని క్యూజీఐఎస్ సాఫ్ట్‌వేర్‌లో నిక్షిప్తం చేసి భూ భారతి పోర్టల్‌లో నమోదు చేయనున్నట్లు తెలిపారు.తెలంగాణ ప్రాంతంలో 1948 నాటికి సుమారు 40 లక్షల సర్వే నంబర్లు ఉండగా, ప్రస్తుతం అవి 2 కోట్ల 29 లక్షలకు పెరిగాయని రాష్ట్రంలోని అన్ని సర్వే నంబర్లకు దశలవారీగా భూధార్ నంబర్లు కేటాయించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించిందన్నారు. రీ-సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు అవసరమైన మానవ వనరులను ప్రభుత్వం సమకూర్చిందని, 5,520 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి లైసెన్సులు జారీ చేశామని, భవిష్యత్తుల్లో బట్టి ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది సర్వేయర్లను నియమించామని చెప్పారు. రాష్ట్రంలోని రెవెన్యూ గ్రామాలను క్లస్టర్లుగా విభజించి ప్రత్యేక పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. భూముల రీ-సర్వే పూర్తయిన తర్వాత ప్రతి కమతానికి ఖచ్చితమైన సరిహద్దులు, ప్రత్యేక పటాలు సిద్ధమవుతాయని, తద్వారా భూ యాజమాన్యంపై ఎలాంటి వివాదాలకు తావు ఉండదన్నారు. భూ భారతి చట్టం ద్వారా సాగు భూముల రిజిస్ట్రేషన్లకు సర్వే పటం తప్పనిసరి చేసిన నేపథ్యంలో రీ-సర్వే ద్వారా భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ప్రక్రియలు మరింత పారదర్శకంగా, వేగవంతంగా మారనున్నాయని తెలిపారు.

## అన్నదాతల ఖాతాల్లోకి సుఖీభవ నిధులు

మొదటిపేజీ తరువాయి

**అమరావతి, జూన్ 19 :**

అన్నదాత సుఖీభవ--పీఎం కిసాన్ పథకం కింద 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన తొలివిడత సాయాన్ని ప్రభుత్వం శనివారం విడుదల చేయనుంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామం నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిధులను విడుదల చేస్తారు. దీనిద్వారా రాష్ట్రవ్యాప్తంగా 46,85,838 రైతు కుటుంబాల ఖాతాల్లో రూ.3,125.47 కోట్లు జమ కానున్నాయి. అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ.20 వేల ఆర్థిక సహాయం అందుతుంది. ఇందులో భాగంగా తొలి విడతలో ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేలు జమ చేయనున్నారు.

# పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవం

**●అడ్మిషన్ ఫీజు స్కూల్ కిట్టు స్కూల్ యూనిఫామ్ నోట్ బుక్స్ ఉచితం**

**జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి జూన్ 19**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని దుమాల రోడ్ లోని గన్న మల్లారెడ్డి షాపింగ్ కాంప్లెక్స్ లో శుక్రవారం పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏఎంసీ చైర్మన్ షేక్ సభేరా బేగం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి సర్పంచుల పోరం మండలం అధ్యక్షులు దొమ్మాటి నరసయ్యపాఠశాల నిర్వాహకులు మొహమ్మద్ కైస్ లు రిబ్బన్ కత్తిరించిప్రారంభోత్సవం చేశారు, ఈ సందర్భంగా పాఠశాల నిర్వహకులు మొహమ్మద్ కైస్ మాట్లాడుతూ మధ్యతరగతి తల్లిదండ్రుల కోసం బంపర్ ఆఫర్ ప్రకటించారు పాఠశాలలో నూతనంగా అడ్మిషన్ అయ్యే విద్యార్థులకు ఫ్రీ అడ్మిషన్ తో పాటు నాణ్యమైన విద్యను అందిస్తామని భరోసా ఇస్తూ వారికి పాఠ్య పుస్తకాలు నోట్బుక్కులు బ్యాగులు యూనిఫామ్ ను తల్లిదండ్రులకు ఉచితంగా ఇస్తామని హర్షద్వనాల మధ్య ఆయన ప్రకటించారు మధ్యతరగతి కుటుంబాలకు డబ్బులు తడిసి మోపెడవుతున్న క్రమంలో పినాకిల్ అటువంటి



వారి కోసం ఊరట నిచ్చే తమ నిర్ణయాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఏం సి చైర్మన్ షేక్ సబేరా బేగం సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి , బి.ఎస్.పి జిల్లా అధ్యక్షులు వరద వెల్లి స్వామి గౌడ్ సీనియర్ జర్నలిస్ట్ లు బండారి బాల్రెడ్డి బురక బాబ్జి ఒగ్గు బాలరాజు యాదవులు మాట్లాడుతూ పినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో చేర్పించినట్లు అయితే ఇంగ్లీష్ మీడియంలో మంచి పట్టు ప్రావీణ్యత ఉన్న మహమ్మద్ కైస్ ఉన్నత చదువులు చదివిన ఉపాధ్యాయులచే ఇంగ్లీష్ మీడియంలో బోధన అందిస్తారన్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో గతంలో రెండు పాఠశాలలను ఇంగ్లీష్ మీడియం లో



స్థాపించి కొన్ని కారణాలతో ఇతరులకు అప్పగించి గల్ఫ్ వెళ్లి తిరిగి వచ్చి ప్రస్తుతంపినాకిల్ అప్పర్ ప్రైమర్ ఇంగ్లీష్ మీడియంను స్థాపించాడన్నారు, విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలలో చేర్పించి సహకరిస్తే మహమ్మద్ కైసు ఇంగ్లీష్ మీడియం లో ప్రతిభావంతులుగా తీర్చి దిద్దుతారు అన్నారు పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాయకులు నేవూరి శ్రీనివాస్ రెడ్డి చందనం మురళి గుండా బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి అఫ్జల్ రఫీక్ పాఠశాల టీచింగ్ స్టాఫ్ తో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు వరదవెల్లి స్వామి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఒగ్గు రజిత బాలరాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్రాల రాజిరెడ్డి, బండారి బాల్రెడ్డి, యమ గొండ బాల్రెడ్డి, చందనం మురళి, జర్నలిస్టులు, తదితరులు పాల్గొన్నారు

# నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19, 2026:**

ప్రభుత్వ విద్యా సంస్థలలో చేపట్టిన నిర్మాణ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అదనపు గదులు, మూత్రశాల నిర్మాణ పనులు, అంగన్వాడీ కేంద్రం, మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంగిపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో చేపట్టిన మూత్రశాల నిర్మాణాన్ని కొందరు కూల్చి వేస్తున్నారని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వారిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేయాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు అందిస్తున్న సౌకర్యాలు, మెనూ పరిశీలించి మూత్రశాలల పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో కొనసాగుతున్న వసతి గృహ అదనపు



తరగతి గదులు, భోజనశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, వంటశాలలో శుభ్రత నిబంధనలు పాటించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులతో పాటు సకల సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుప్పట్లు పంపిణీ చేశారు.హాజీపూర్ మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయానికి సందర్శించి అదనపు గదులు, భోజనశాల పనులను పరిశీలించారు. వంటశాలలో విద్యార్థులకు ఆహారం తయారీ సమయంలో శుభ్రత నిబంధనలు పాటించాలని, నిత్యావసర సరుకులను క్రమ పద్ధతిలో నిల్వ చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ పుష్పలతతో కలిసి కార్యాలయం రికార్డులు,



రిజిస్టర్లు తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ప్రజలకు జవాబుదారీగా వ్యవహరించాలని తెలిపారు. భూభారతి రెవెన్యూ సదస్సులలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించి రికార్డులతో సరిచూసి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మండల వ్యవసాయ అధికారితో మాట్లాడుతూ రైతులకు పంట మార్పిడి, భూసారం పెంపుదల, పంట సాగులో అవలంబించవలసిన మెలకువలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం మండలంలోని ముల్కల్ల లో గల ఇసుక రీచ్ ను సందర్శించి ఇసుక తరలింపు ప్రక్రియను పరిశీలించారు. మన ఇసుక వాహనం యాప్ ద్వారా ఇసుకను బుక్ చేసుకున్న లబ్ధిదారులకు మాత్రమే ఇసుక తరలించాలని, నిబంధనలు ఉల్లంఘించినట్లైతే సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓ టి పి లేని ట్రాక్టర్ బయటకు వెళ్లకూడదని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన పోడు రైతుల సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 19.**

**-అటవీశాఖ అధికారులతో ఫోన్లో మాట్లాడి,మళ్లీ సర్వే నిర్వహించాలని ఆదేశం.**

పినపాక మండలంలోని బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాలకు చెందిన గిరిజన పోడు రైతుల సమస్యపై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తక్షణమే స్పందించారు. అటవీశాఖ అధికారులు తమను వ్యవసాయం చేసుకోనివ్వకుండా అడ్డుకుంటున్నారని రైతులు పినపాక మండలంలో పర్యటించిన ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. వినతిపత్రంపై ఆయన సానుకూలంగా స్పందించి, వారికి అండగా నిలుస్తానని భరోసా



ఇచ్చారు.గత కొంతకాలంగా బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాల్లోని సుమారు 45 గిరిజన కుటుంబాలు పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. అయితే ఇటీవల అటవీశాఖ అధికారులు వారి వ్యవసాయ పనులను అడ్డుకోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తమ జీవనాధారమైన భూములను కాపాడాలని కోరుతూ గిరిజన రైతులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును కలిసి తమ సమస్యను వివరించారు.

రైతుల ఆవేదనను విన్న ఎమ్మెల్యే వెంటనే అటవీశాఖ ఉన్నతాధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గిరిజన రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, సంబంధిత భూములపై మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

అర్హులైన గిరిజన రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని, వారి హక్కులను పరిరక్షించేందుకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే స్పందనపై బోటిగూడెం, బందగిరినగర్ గ్రామాల గిరిజన రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్నారుల చదువుకో భరోసా ...పదవ తరగతి వరకు చదివిస్తామని హామీ ..

**మల్కాజ్‌గిరి 19 జూన్ (జనసముద్రం న్యూస్):**

పేదరికం కారణంగా చదువుకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిన ఇద్దరు బాలికలకు మానవసేవే మాధవసేవ గ్రూప్ అండగా నిలిచి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించింది.



మల్కాజిగిరి ఇందిరా నెహ్రూ నగర్‌కు చెందిన సంగీత కుమార్తె రిషిత, స్రవంతి కుమార్తె లాస్య సర్వోదయ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పిల్లల చదువులను కొనసాగించడం వారి తల్లులకు భారంగా మారింది.ఈ విషయం స్థానికులు, పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకున్న మానవసేవే మాధవసేవ గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు వెంటనే స్పందించి సభ్యులతో చర్చించారు. విద్యార్థినుల పరిస్థితిని అర్థం చేసుకున్న గ్రూప్ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి, ఇద్దరు బాలికల వార్షిక ఫీజుల కోసం రూ.13 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ, విద్య ప్రతి చిన్నారి హక్కు ఆర్థిక ఇబ్బందులు వారి కలలకు అడ్డంకిగా మారకూడదు. అందుకే ఈ ఇద్దరు విద్యార్థినుల విద్యకు పదో తరగతి వరకు అవసరమైన ఖర్చులను మా 'మానవసేవే మాధవసేవ' గ్రూప్ భరిస్తుంది" అని తెలిపారు.గ్రూప్ తీసుకున్న ఈ నిర్ణయంపై విద్యార్థినుల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో కుమ్మరి రాజు, మహమ్మద్ రషీద్, అనిత, రాధికతో పాటు పలువురు గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం సమాజం కలిసి ముందుకు రావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం చాటిచెప్పింది.

## రోడ్డు ఆర్ఎబి ఎఈని పిలిపించి రోడ్డు సమస్యలను వివరిస్తున్న సర్పంచ్



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

తలకొండపల్లి మండల కేంద్రంలోని రోడ్డు సమస్యలను రోడ్డు ఆర్ఎబి ఏఈని పిలిపించి సమస్యలను వారికి వివరిస్తున్న తలకొండపల్లి మండలం సర్పంచ్ లు సంఘం అధ్యక్షులు. సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్. రోడ్డు వెడల్పు చేసిన తర్వాత వాహనాలు వేగంగా వెళ్ళటం జరుగుతుంది. కావున పాఠశాలల దగ్గర మరియు జనాభా ఎక్కువ తిరిగే చోట ప్రమాదాలు జరగవచ్చు కావున అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు వేయాలని కోరారు. అలాగే ఓపెన్ అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవటం వల్లన మురుగునీరు ఎక్కడికి అక్కడ నిలిచి పోవటం జరుగుతుంది కావున డ్రైనేజీ పనులను పక్కగా పూర్తిచేసి వాటిపై మూతలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే రోడ్ లెవెలింగ్ సరిగ్గా లేకపోవడం వల్లనా పద్మ విఠల్ షేటర్ దగ్గర రోడ్డుపై నీరు నిలిచిపోవటం జరుగుతుంది. కావున సజువుగా వెళ్లేలా చేయాలనీ కోరారు.

## ఎంఏ తెలుగు కోర్సు ప్రవేశాలకు జూన్ 24 వరకు గడువు

**●జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న**

**ఎల్కతుర్తి జూన్ 19(జనసముద్రం)**

వరంగల్‌లోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని జానపద గిరిజన విజ్ఞానపీఠంలో రెగ్యులర్ ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశాలకు ఈనెల 24వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జానపద గిరిజన విజ్ఞానపీఠం పీఠాధిపతి డాక్టర్ గడ్డం వెంకన్న తెలిపారు. 2026--27 విద్యాసంవత్సరానికి సంబంధించి పలు పీజీ కోర్సుల ప్రవేశాల కోసం తెలుగు విశ్వవిద్యాలయం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఎం.ఏ తెలుగు కోర్సులో ప్రవేశం పొందదలచిన అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు.పూర్తి చేసిన



దరఖాస్తులను జూన్ 24లోగా సాధారణ రుసుముతో, జూన్ 30 వరకు ఆలస్య రుసుముతో సమర్పించవచ్చన్నారు.ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం వశ్రీబస్త్రబబఅఅజవతీంఅ.ఖఎ.అఅ, లేదా జూర్బఎవ్.శీతీస్త్ర ను సందర్శించాలని సూచించారు. అదనపు వివరాల కోసం 9989417299, 9989139136, 7989385451 నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## విఠాయిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం.

**●కౌన్సిలర్ కోగూరి అనితా శ్రీనివాస్ రెడ్డి,**

**●ఎంఈఓ పాండు.**

**జన సముద్రం ప్రతినిది పి శ్రీనివాస్.**

ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని విఠాయిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం చిన్నారులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.కొత్తగా పాఠశాలలో చేరే ఒకటవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 10వ వార్డు కౌన్సిలర్ కోగూరి అనిత శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారి పాండు హాజరయ్యారు.పాఠశాల లోని విద్యార్థినీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను,నోట్ బుక్స్ ను కౌన్సిలర్ అనిత శ్రీనివాస్ రెడ్డి, ఎంఈఓ పాండుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కే. అనిత శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులను



ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని, వారికి ఉచితంగా ఏకరూప దుస్తులను, ఉదయం అల్పాహారం,మధ్యాహ్న భోజన సదుపాయం, ప్రభుత్వమే కల్పిస్తుందని ఆయన అన్నారు. "ప్రైవేట్ పాఠశాల వద్దు.. ప్రభుత్వ పాఠశాల ముద్దు"అని ఆయన అన్నారు.ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ తీసుకున్న ఉపాధ్యాయులతోనే బోధిస్తారని,గ్రామ ప్రజలు చిన్నారులను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కౌన్సిలర్ కోగూరి అనితా శ్రీనివాస్ రెడ్డి గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, గ్రామ ముఖ్య నాయకులు శ్రీధర్, రవి,శంకర్,మురళి, గాన్నేరాం తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు : సీఐ వెంకటేశ్వరరావు .

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి , జూన్ 19.**

ఖరీఫ్ సీజన్ ప్రారంభం నేపథ్యంలో కరకగూడెం మండలంలోని ఫెర్టిలైజర్, విత్తనాల దుకాణాల్లో శుక్రవారం సీఐ వెంకటేశ్వరరావు , ఎస్ ఐ నాగేశ్వరావు లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.కరకగూడెం మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని పలు దుకాణాలను తనిఖీ చేశారు. విత్తనాల స్టాక్ రిజిస్టర్లు, లైసెన్సులు, బిల్ బుక్స్, గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు అమ్ముతున్న పత్తి, మిర్చి, వరి విత్తనాల బ్యాచ్ నంబర్లు, ఎక్స్‌పైరీ తేదీలు సరిచూశారు.ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, "రైతుల జీవితాలతో చెలగాటమాడే నకిలీ విత్తనాల దందాను ఉపేక్షించేది లేదు. లైసెన్స్ లేకుండా, బిల్లులు ఇవ్వకుండా నకిలీ విత్తనాలు, కల్తీ ఎరువులు అమ్మినట్లు తేలితే పీడీ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటాం" అని హెచ్చరించారు.



రైతులు కూడా అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ గుర్తింపు పొందిన దుకాణాల్లోనే బిల్లుతో సహా విత్తనాలు కొనాలని సూచించారు. నకిలీ విత్తనాల సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు గానీ, స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ తెలియజేయాలని కోరారు. అలాగే షాపు యజమానులు రేట్ల పట్టికను అందరికీ కనిపించేలా ఉంచాలని ఆదేశించారు.

ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కళాశాలలో ముగిసిన "ఏ ఐ & డిజిటల్ లెర్నింగ్ " శిక్షణ

**కోరుట్ల నియోజకవర్గం జనసముద్రం న్యూస్ మహమ్మద్ అఫ్రోజ్ జూన్ 19 మెట్ పల్లి:**

పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం రోజున కృత్రిమ మేధస్సు (ఏ ఐ) డ డిజిటల్ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. వేంకయ్య మాట్లాడుతూ, కోరుట్ల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో లెక్చరర్ గా పని చేస్తున్న ఎస్.సందీప్ ను మా కళాశాలకు ట్రైనర్ గా రావడం సంతోషకరమన్నారు.మా కళాశాల విద్యార్థులు, వివిధ పాఠశాలల్లో 30 గంటల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, దాంతో విద్యార్థులకు నైపుణ్యాలు బాగా పెరుగుతాయని ప్రిన్సిపాల్



ప్రకటించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ తొంటి దేవన్న,ఫ్యాకల్టీ కో- ఆర్డినేటర్ లు బిల్ల రాజేందర్,ఏ.మనోజ్ కుమార్ నాతో పాటు బోధన మరియు బోధనేతర సిబ్బంది విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ సందీప్ ను ప్రిన్సిపాల్ నేతృత్వంలో కళాశాల సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు.

## వెల్దండలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టాపన వార్షికోత్సవం

**వెల్దండ,జూన్,20(జనసముద్రం న్యూస్)**

వెల్దండ మండల కేంద్రంతో పాటు చొక్కన్నపల్లిలో బొడ్రాయి ప్రతిష్టాపన 4వ వార్షికోత్సవం పూర్తయిన సందర్భంగా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బొడ్రాయి, గ్రామ, కుల దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను ముదిరాజ్, పంచాయతీ కార్యదర్శి గిరి, వార్డు సభ్యులు కవిత రమేష్, వాణి పురుషోత్తం, మంజుల శ్రీను, శేఖర్, దేవేందర్, మల్లీశ్వరి రంగనాథం, వెంకటేష్ , మానస రాజు,రమేష్ , సునీత ఆనంద్ , రవీందర్ రెడ్డి , మట్ట భరత్ గౌడ్ ,శంకరయ్య ,కొయ్యల పుల్లయ్య గ్రామస్తులు ,తదితరులు పాల్గొన్నారు



## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం విజయవంతం చేయాలి,

**•రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19, 2026:**
ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లు, ఎ ఈ ఆర్ ఓ లతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని, ముఖ్యంగా పట్టణాలలో మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ విభాగాలుగా సమాచారాన్ని విభజించి సవరణ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు సమావేశాలు నిర్వహించి సంబంధిత ఫోటోలు, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు స్థానిక భాషలో ముద్రించబడతాయని, బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్లకు అందజేయబడిన ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు,






ఈ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని, మ్యాపింగ్ చేయబడని ఓటర్ల వివరాలను అప్డేట్ ఆప్షన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు.
జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, బూత్ స్థాయి అధికారులకు శిక్షణ నిర్వహించి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై జిల్లాలో బ్యానర్లు, హోర్డింగ్ల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని, ప్రతివారం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.
ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి,

**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19, 2026:**
విద్యావ్యవస్థ బలోపేతం దిశగా ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్ తో కలిసి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాసంస్థల అభివృద్ధి దిశగా అనేక చర్యలు చేపడుతుందని తెలిపారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ, అదనపు గదులు ఇతర సౌకర్యాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున జిల్లా వ్యాప్తంగా



అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని కస్తూరిబా గాంధీ విద్యాలయాలలో అదనపు తరగతి గదులు, భోజనశాలల నిర్మాణ పనులను చేపట్టి విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, విద్యాలయాలలో అధిక మొత్తంలో అడ్మిషన్లు కల్పించి నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. 200 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించడం జరుగుతుందని, విద్యాశాఖ అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, ప్రభుత్వ పాఠశాలలలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి విద్యార్థులు పాఠశాలకు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. నాణ్యమైన విద్య అందించడంలో మంచిర్యాల జిల్లా 3వ స్థానంలో ఉందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉన్నత విద్య అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం విద్యారంగంతో పాటు వైద్య రంగ అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. జిల్లాలో సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు, మాతా శిశు ఆసుపత్రి ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సాదా బైనమా దరఖాస్తుల పరిశీలన పగడ్బందీగా చేపట్టాలి,

**•మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19, 2026: మంచిర్యాల**
జిల్లాలో సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారం క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను అనుసరించి పకడ్బందీగా చేపట్టాలని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని కోటపల్లి, చెన్నూర్ మండలాల తహసిల్దార్ కార్యాలయాలను బి సెక్షన్ సూపరింటెండెంట్ తో కలిసి సందర్శించి సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం,భూభారతి పెండింగ్ దరఖాస్తులు, భూ సేకరణ సంబంధిత అంశాలపై కార్యాలయ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. రాములు, మాట్లాడుతూ సాదా బైనమా దరఖాస్తుల పరిష్కారంలో భాగంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు తీసుకోవాలని






సిబ్బందికి సూచించారు.ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా భూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి భూభారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, విరాసత్ ఇతర సేవలను ద్వారా నిబంధనల ప్రకారం భూ సంబంధిత సర్వీసులను వేగవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిష్కరణ వేగవంతం చేయాలని తెలిపారు. భూ సేకరణ ప్రక్రియలో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం విషయంలో నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని, కార్యాలయానికి వచ్చే ప్రజలతో స్నేహపూర్వకంగా మెలగాలని, సర్టిఫికెట్లను నిబంధనలకు లోబడి నిర్ణీత గడువులోగా జారీ చేయాలని తెలిపారు. చెన్నూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా ప్రత్యక్ష సమగ్ర సవరణ కార్యక్రమం - హెల్ప్ డెస్క్ ని సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ నెల 25వ తేదీ నుంచి నిర్వహించనున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం దృష్ట్యా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ నిధి నిరుపేదలకు ఎంతో ఉపయోగకరం : ఎమ్మెల్యే పాయం.

**జన సముద్రం న్యూస్ , పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 19.**
పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కరకగూడెం మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,27,000 విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ప్రజల అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, వైద్య ఖర్చులు మరియు ఇతర అత్యవసర అవసరాలకు సహాయం అందిస్తోందని తెలిపారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకల్లో పాల్గొని పార్టీ నాయకులు,



కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో యువత, రైతులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయన చేస్తున్న పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల



కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి,





**•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 19, 2026:**
మంచిర్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు ఇతర విద్యాసంస్థల భవనాలు, గ్రామపంచాయతీలలో వి.ఓ. భవనాలు, పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి అధికారులు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో భవన నిర్మాణాల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలో విద్యాసంస్థల భవనాల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. నిర్మాణ దశలకు సంబంధించి యు.సి. లు సమర్పించాలని, గుత్తేదారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టిన రహదారుల నిర్మాణం, వి. ఓ. భవనాలు, పంచాయతీ కార్యాలయ భవనాలు, అంగన్వాడి కేంద్ర భవనాల నిర్మాణాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం డి ఈ లు, ఎ.ఈ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కోనరాజుపల్లె అభయాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ సీతారాముల కళ్యాణం

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 19:**
కడప జిల్లా ఒంటిమిట్ట మండలంలోని కోనరాజుపల్లె అరుంధతివాడ గ్రామంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రతి సంవత్సరం జూన్ నెలలో రెండు రోజులపాటు ఘనంగా నిర్వహించే వార్షిక ఉత్సవాలు ఈసారి కూడా వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.
ఈ నేపథ్యంలో 20 తేది శనివారం ఉదయం 8 గంటలకు స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించబడనున్నాయి. అనంతరం ఉదయం 10 గంటలకు శ్రీ సీతారాముల స్వామివారి కళ్యాణ మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో జరగనుంది. మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారు.
సాయంత్రం 8 గంటలకు కోలాటం, భజన కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకోనున్నాయి.
ఈ ఉత్సవాలు ఆదివారం (21వ తేదీ) కూడా కొనసాగనున్నాయి. ఆ రోజు ఉదయం ప్రత్యేక పూజలు, ఆకు పూజ, తీర్థప్రసాదాల వినియోగం అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అన్న ప్రసాద వితరణ జరుగుతుంది. మధ్యాహ్నం 1 గంటకు బండలాగుడు పోటీలు నిర్వహించనున్నారు. సాయంత్రం 5 గంటలకు



శ్రీ సీతారామ స్వామివారి గ్రామోత్సవం పురవీధులలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొననున్నట్లు తెలిపారు.
భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ ఆధ్యాత్మిక మహోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వెల్దండ,జూన్,20(జనసముద్రం న్యూస్)**
మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజుని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల పుల్లయ్య ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని భరత్ గౌడ్ ఆయన సేవలను కొనియాడారు.



రాహుల్ గాంధీ త్వరలో ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,శివ గౌడ్,ఎండి అఫ్రోజ్, ఎండి సమీర్,సతీష ,శివ,రాజేష్,ప్రవీణ్ ,గౌతమ్ తదితరులు ఉన్నారు

## నేడు ఎస్జీఈసీ 25వ స్నాతకోత్సవం...

**-- కేంద్ర మంత్రి పెమ్మసాని గుడ్లవల్లేరుకు రాక...**

**జనసముద్రం న్యూస్ న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.19.**
శేషాద్రిరావు గుడ్లవల్లేరు ఇంజినీరింగ్ కాలేజీ 25వ స్నాతకోత్సవం శనివారం నిర్వహించనున్నట్లు ఆ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.కరుణకుమార్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర గ్రామీణాభివద్ధి శాఖామంత్రి పెమ్మసాని చంద్రశేఖరరావు విచ్చేయనున్నారని చెప్పారు. వారితో పాటు మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము రానున్నారని పేర్కొన్నారు.



## మాచర్ల లో నిర్వహించిన విజయోత్సవ సభకు తరలి వెళ్ళిన పట్లవీడు టీడీపీ నాయకులు, కార్యకర్తలు

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 19;**
కూటమి ప్రభుత్వం రెండేళ్ళ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయోత్సవ సభ కు వెల్దుర్తి మండలంలోని పట్లవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు బోయిన చిన్న లింగయ్య, బత్తుల



ఏడుకొండలు, బీరవల్లి రామిరెడ్డి మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్ళటం జరిగింది.

# గంజాయి నిర్మూలనపై ప్రత్యేక నిఘా ఉంచిన గుడివాడ వన్ టౌన్ పోలీసులు,

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.19.**

గుడివాడ I వ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో మాదకద్రవ్యాల (గంజాయి) నిర్మూలనపై ప్రత్యేక నిఘా ఉంచిన పోలీసులు, ఈరోజు అక్రమంగా గంజాయి అమ్ముతున్న మరియు కొనుగోలు చేస్తున్న నిందితులను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

గుడివాడ సబ్-డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పి. శ్రీనివాస్ పర్యవేక్షణలో, గుడివాడ I టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్, కె. శ్రీనివాస్ మరియు సబ్-ఇన్‌స్పెక్టర్ పి. కుమార్ రాజా , గంజాయి అక్రమ రవాణా పై విశ్వసనీయ సమాచారం అందుకున్న నేపథ్యంలో, ఈరోజు ఉదయం 11.00 గంటలకు గుడివాడ బైపాస్ రోడ్డులోని యలవర్తి గ్రౌండ్ వెనుక ఉన్న పొదలు ప్రాంతంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఐదు మంది వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి సుమారు 2.0 కిలోల



గంజాయి ను, రెండు మోటార్ సైకిల్ లను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో, నలుగురు నిందితులు రెండు మోటార్ సైకిల్ లు తో గంజాయి కొనుటకు బయలుదేరి, ఏలూరు దాటినాక అక్కడ ఒక పల్సర్ మోటార్ సైకిల్ దొంతనం చేసినట్లు, సదరు మూడు మోటార్ సైకిళ్ళు తో కలిసి సీలేరు ఏజెన్సీకి వెళ్ళి అక్కడ గుర్తు తెలియని వ్యక్తికి దొంగతనం చేసిన మోటార్ సైకిల్ ఇచ్చి అతని వద్ద గంజాయిని తెచ్చి, గంజాయిని ఐదుగురు పంచుకొని, దానిలో కొంత తాగినట్లు మరియు కొంత పోట్లాలుగా చేసి ఎవరికైనా అమ్మటానికి మిగిలిన గంజాయిని గుడివాడ బైపాస్ రోడ్డులోని యలవర్తి గ్రౌండ్ వెనుక ఉన్న తుప్పలువద్ద దాచి పెట్టినట్లు, ఈ రోజున అయిదవ నిందుతుడుకి గంజాయి అమ్ముటకు చూడగా పోలీస్ వారు వచ్చి పట్టుకున్నట్లు నేరం ఒప్పుకున్నారు. ఈ నేపథ్యంలో, మొత్తం 6 మందిపై కేసు నమోదు చేసి, అదుపులో ఉన్న 5 మందిలో నలుగురును గుడివాడ కోర్టు నందు హాజరు పరచి, వారిని 14 రోజులు రిమాండ్ నిమిత్తం మచిలీపట్నం జైలుకు తరలించడం జరిగింది. సీ.సీ ఎల్. (జువెనెల్) ను, విజయవాడ జువెనెల్ కోర్టు నందు హాజరపర్చడమైనది. ఈ సందర్భంగా సి.ఐ కె. శ్రీనివాస్ మాట్లాడుతూ: "గుడివాడ I టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి అక్రమ రవాణా చేసినా, అమ్మినా లేదా వినియోగించినా, వారి పై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాము. యువత భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి విక్రయించినా లేదా సేవించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు. . ప్రజలు పోలీసులతో సహకరించి ఈ నేరాలను నివారించడంలో భాగస్వాములు కావాలి" అని తెలిపారు.

# మాచర్ల పట్టణంలో దద్దరిల్లిన విజయోత్సవ సభ..!

- దిగ్విజయ ర్యాలీలో కదంతొక్కిన జన సంద్రోహం..!
- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరాజనాలు..!
- బెబ్బులి పులి బ్రహ్మానందరెడ్డి కి బ్రహ్మరథం -- చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు
- తండ్రికి తగ్గ తనయుడు జేబీఆర్ -- ఎమ్మెల్యే చదలవాడ
- పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరింది -- ఎమ్మెల్యే భాష్యం
- పసుపు హిట్ తో కాక్రోచ్ లను తరిమికొడతాం - ఎమ్మెల్యే జూలకంటి

**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 19;**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస మహల్ సెంటర్, మెయిన్ రోడ్డులో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభా జనసంద్రోహంతో దద్దరిల్లింది. ముందుగా వెల్దుర్తి నుంచి వేలాది ద్విచక్ర వాహనాలు, వందలాది ట్రాక్టర్లు, కార్లలో వచ్చి స్థానిక శ్రీశైలం రోడ్డులోని పెద్దాంజనేయస్వామి వారి దేవస్థానంలో అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నుంచి ఇసుకెస్తే రాలనంత జనసంద్రోహం నడుమ భారీ ర్యాలీ తీశారు. కిలో మీటర్ వరకు సాగిన నాలుగు గంటల సమయం పట్టగా పసుపు, ఎరుపు, కాషాయం జెండాలు ర్యాలీలో రెపరెపలాడాయి. డీజే మోతలు, కోలాటాలు, డప్పువాయిద్యాల నృత్యాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి. కోలాహలంగా సాగుతున్న ర్యాలీలో గజమాలతో కూటమి పార్టీల శ్రేణులు అతిరథ మహారథులకు స్వాగతం పలికారు. రింగ్ రోడ్డు సెంటర్, నాగార్జున కళామందిరం మీదిగా ర్యాలీ శ్రీనివాస మహల్ సెంటర్ వద్దనున్న బహిరంగ సభ వేదిక వద్దకు సాగింది. టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి విగ్రహానికి





పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ జోడితో అన్ని ప్రభుత్వ రంగాలు ఉన్నతంగా ముందుకు పోతున్నాయని నేతలు కొనియాడారు.

### బెబ్బులి పులి బ్రహ్మరెడ్డికి బ్రహ్మరథం -- ఛీఫ్ విప్ జీవీ

మాచర్ల నియోజకవర్గంలో గత వైసిపి అరాచక శక్తులపై తిరగబడి ప్రజలను రక్షించిన బెబ్బులిపులి బ్రహ్మరెడ్డికి నేడు బ్రహ్మరథం పట్టారని వినుకొండ ఎమ్మెల్యే ప్రభుత్వ ఛీఫ్ విప్ జీవి ఆంజనేయులు కొనియాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధి సంక్షేమం విజయపథంలో ముందుకుపోతుందని వివరించారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు,రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు చూసి విజయోత్సవ ర్యాలీలకు ప్రజల తరలివస్తున్నారని తెలిపారు. పిన్నెల్లి దౌర్జన్య పై గలమెత్తి, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, ప్రజా విజయంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పుకొచ్చారు. అభివృద్ధికి చిరునామాగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని,ఇచ్చిన ప్రతి హామీలకు మించి సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తుందని గుర్తు చేశారు.

### తండ్రికి తగ్గ తనయుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి -- ఎమ్మెల్యే చదలవాడ

మాజీ శాసన సభ్యులు దివంగత జూలకంటి నాగిరెడ్డికి తగ్గ తనయుడు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు అన్నారు. పిన్నెల్లి సైకో సైన్యంపై యుద్ధం చేసి మరి,తెలుగుదేశం పార్టీని గెలిపించిన ప్రజలకు జూలకంటి ప్రశాంత జీవనాన్ని అందుస్తున్నారని చెప్పారు. కుప్పం తో సమానంగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నాడు. 175 నియోజకవర్గాలు ఎవరికైనా సీటు ఉంటుందో లేదో తెలియదు కానీ, మాచర్ల నియోజకవర్గానికి బ్రహ్మారెడ్డి ఎప్పుడూ ఎమ్మెల్యే గానే ఉంటారని జ్యోష్యం చెప్పారు.

### పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరింది - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన పిన్నెల్లి సోదరులకు మదం తగ్గలేదని మండిపడ్డారు. ప్రజలను చిత్రహింసలు పెట్టి, రాజకీయ పబ్బం గడిపే నీచులకు ఏం తెలుసు ప్రజాస్వామ్యం విలువ అని విమర్శించారు. ప్రజల మనిషిగా బ్రహ్మారెడ్డి అభివృద్ధి వైపు పయనిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు.

### పసుపు హిట్టుతో కాక్రోచులను తరిమికొడతాం - ఎమ్మెల్యే జూలకంటి

పులి అని చెప్పుకునే జగన్ రెడ్డి నేడు కాక్రోచ్ మాదిరిగా తయారయ్యాడని, పసుపు హిట్ కొట్టి మరి, రాష్ట్రం నుంచి తరిమి కొడతామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రూ. 1732 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి, రూ. 650 కోట్ల సంక్షేమాన్ని ప్రజలకు అందించామని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు. సంక్షేమాన్ని,అభివృద్ధిని కలిపి అభివృద్ధిగా లెక్కలో చూపటం పిన్నెల్లి మోసపూరిత విధానాలకు నిదర్శనం అన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉండాలని ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్, భూ సేకరణకు రూ. 78 కోట్ల నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. వరికపూడిశెల నిర్మించుకుంటే పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటానని అనాడే చెప్పానని.., ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న పిన్నెల్లి సన్నాసి సిగ్గులేకుండా ఇంకా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ జీవితం కన్నా, ప్రజాసేవే తనకు ముఖ్యమని చెప్పారు. ప్రజా శ్రేయస్సుకు కట్టుబడి తన రాజకీయ జీవితం ఉంటుందని వెల్లడించారు. ఈ విజయోత్సవ సభా కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# ఒక వృద్ధ మహిళకు అంతిమ సంస్కారాలు నిర్వహించిన స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 19;**

మాచర్ల పట్టణానికి చెందిన తడిపి వెంకటరమణ అనే 70 సంవత్సరాలు వృద్ధ మహిళ అనారోగ్య కారణంతో మాచర్ల గవర్నమెంట్ హాస్పిటల్ లో తనువు చాలిచింది. ఆ వృద్ధ మహిళకు గురువారం రాత్రి అంతిమ సంస్కారాలు నిర్వహించినట్లు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. దాదాపు 40 సంవత్సరాలు క్రితం మాచర్ల పట్టణంలో జీవనం సాగిస్తు భర్తను, పిల్లలను వదిలేసి ఎక్కడికో దూరంగా వెళ్ళిపోయింది. మరలా ఇప్పుడు రెండు సంవత్సరాల క్రితం నుంచి మాచర్ల పట్టణంలో కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంది. కొంతకాలంగా అనారోగ్య కారణాలతో ఇబ్బంది పెడుతున్న ఆమె గవర్నమెంట్ హాస్పిటల్ లో చేరగా పరిస్థితి విషమించి చనిపోవటం జరిగింది. ఈ విషయం పట్టణ పోలీస్ స్టేషన్ వారికి తెలియజేయగా పట్టణ ఎస్సై స్వర్ణలత మేడం అక్కడికి వెళ్లి వివరాలను సేకరించారు. ఆమె ఇంటి పక్కన ఉన్నటువంటి చుట్టుపక్కల వారిని విచారించగా ఆమె కొడుకు ఉండే అడ్రస్సు చెప్పారు. పోలీసు వారు ఆ కొడుకు కి ఫోన్ చేసి పోలీస్ స్టేషన్కు పిలిపించి గవర్నమెంట్ హాస్పిటల్ లో ఉన్న తమ తల్లి శవాన్ని చూపించారు. అయితే ఆమె కుమారుడు నాకు సంబంధం లేదని మేము చిన్నప్పుడు ఉండగానే మా నాన్న ని, నన్ను వదిలేసి ఎక్కడికి వెళ్ళిపోయినదని కావున మేము ఆమె అంత్యక్రియలు చేయబోమని చెప్పాడు. మాచర్ల పట్టణ ఎస్ఐ స్వర్ణలత మేడం ఆమె కుమారుల చేత సంతకం చేయించుకుని ఆమెకు అంత్యక్రియలు చేయవలసిందిగా స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ మెట్టు గోవింద రెడ్డి ని కోరగా, ఆయన వెంటనే స్పందించి తమ సభ్యుల సహకారంతో శుక్రవారం రాత్రి ఆ వృద్ధ మహిళ శవాన్ని పూడ్చి వేశారు. రాత్రిపూట శవం హాస్పిటల్ లో ఉంటే దుర్వాసనకు గురై ప్రజలు ఇబ్బంది పడతారని ఉద్దేశంతో మెట్టు గోవిందరెడ్డి వెంటనే శవాన్ని తమ సభ్యులతో కలిసి శవానికి రాత్రిపూట అంత్యక్రియలు నిర్వహించారు. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కండ్లకుంట అంగన్వాడి టీచర్ చెన్నుపల్లి రుక్మిణి, ప్రభుత్వ ఉపాధ్యాయులు గంద్రకోట శివసుందర ప్రసాద్, మహిమ సిల్క్ షో రూమ్ వెంకటేశ్వర్లు, పైపుల కంపెనీ బాబు తదితరులు పాల్గొన్నారు.

# మంగంపేట గ్రామ పంచాయతీలో తనిఖీలు చేపట్టిన విజిలెన్స్ అధికారులు

- పంచాయతీరాజ్ జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి

**తిరుపతి జిల్లా ఇన్చార్జి న్యూస్, జూన్ 19 జన సముద్రం న్యూస్**



తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండల పరిధిలోని మంగంపేట గ్రామ పంచాయతీలో గత ఐదేళ్లలో పంచాయతీ నిధుల వినియోగంలో అవకతవకలు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో తనిఖీలు నిర్వహించారు.

గ్రామానికి చెందిన గల్లా శ్రీను ఇచ్చిన ఫిర్యాదు మేరకు గత ఏప్రిల్ నెలలో అధికారులు ప్రాథమిక విచారణ చేపట్టి, పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను పరిశీలన కోసం తిరుపతికి తరలించారు. అనంతరం అందిన వినతులు, ఫిర్యాదులపై స్పందించిన జిల్లా యంత్రాంగం మరింత లోతైన విచారణ చేపట్టింది.

ఈ సందర్భంగా మంగంపేట పంచాయతీ కార్యాలయానికి చేరుకున్న జాయింట్ డైరెక్టర్ సాంబశివారెడ్డి, సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి మరియు ఇతర అధికారులతో సమావేశమై గత ఐదేళ్లలో పంచాయతీ నిధుల వినియోగానికి సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. సంబంధిత పత్రాలు, వినతిపత్రాలను స్వీకరించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, పంచాయతీలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అంశాలపై సమగ్ర పరిశీలన నిర్వహించి వారం రోజుల్లో నివేదిక సిద్ధం చేస్తామని తెలిపారు.

ఈ తనిఖీల కార్యక్రమంలో పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీర్ విజయ్‌కుమారి, డీఈ వెలుగొండయ్య, డీఈఈ బీఎస్ఆర్ ప్రసాద్, జిల్లా డీఎల్‌పీవో సురేష్‌నాయుడు, ఏఈఈ శ్రీనివాసులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, మంగంపేట పంచాయతీ సిబ్బంది, సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు ఫిర్యాదుదారుడు పాల్గొన్నారు.

# పుట్టగొడుగుల్లా అక్రమ లే అవుట్లు






- వ్యవసాయ భూములను ప్లాట్లుగా మార్చి విక్రయాలు
- అధికారుల పర్యవేక్షణ కరవు..
- నరసాపురం పరిసరాల్లో విచ్చలవిడిగా లేఅవుట్లు

**నరసాపురం, జూన్ 19 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

నరసాపురం పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో అక్రమ లే అవుట్లు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. వ్యవసాయ భూములను ఎటువంటి అనుమతులు లేకుండానే చదును చేసి ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధాన రహదారులకు ఆనుకుని ఉన్న పంట భూములను లాభాపేక్షతో రియల్ ఎస్టేట్ వ్యాపారులు లే అవుట్లుగా మార్చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిబంధనల ప్రకారం సంబంధిత శాఖల అనుమతులు, రహదారులు, డ్రైనేజీ, పార్కులు వంటి సదుపాయాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ, అనేక ప్రాంతాల్లో వాటిని పట్టించుకోకుండా ప్లాట్ల విక్రయాలు జరుగుతున్నాయని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వ్యవసాయ భూములు తగ్గిపోవడంతో భవిష్యత్తులో ఆహార ఉత్పత్తిపై ప్రభావం పడే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్రమ లే అవుట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఖజానా ని గండిపడకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. నరసాపురం పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న భూముల చదును పనులు, ప్లాట్ల ఏర్పాట్లు దీనికి నిదర్శనంగా కనిపిస్తున్నాయి.

# వార్షిక రుణ ప్రణాళిక 2026-27 అంచనాల బడ్జెట్.





**దొనకొండ జూన్ 19 జన సముద్రం :**

స్థానిక వెలుగు కార్యాలయంలో ఎంఎస్సీకి ఏఏపి టు పై శిక్షణ కార్యక్రమం మండల సమైక్య అధ్యక్షురాలు అధ్యక్షతన వహించడం జరిగింది. శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా స్థానిక జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల అనుసరించి మండలంలోని 34 గ్రామ సంఘాలలో ఏఏపీ టు యావల్ యాక్షన్ ప్లాన్ 2026 మరి 27 రెండు రోజుల శిక్షణ తరగతులు మొదట రోజు మాట్లాడుతూ 8 ఎనిమిది రకాల అంశాల పైన బడ్జెట్ అంచనాలు తయారు సంఘం మీటింగ్ ఏర్పాటు చేసుకొని బడ్జెట్ అంశాలను తయారు చేయాలని తెలియజేయడం జరిగింది. వీటిలో ముఖ్యంగా వ్యవసాయము ప్రతి గ్రామ సంఘంలో డ్వాక్రా గ్రూపులో ఉన్న మహిళలు వ్యవసాయం చేస్తున్నప్పుడు ఏ రీతిగా సమ్మరీకరించుకోవాలి తెలియజేయడం జరిగినది. బ్యాంకు లోన్ల ద్వారా శ్రీనిధి ద్వారా సిఐఎఫ్ ద్వారా ఉన్నత ద్వారా మొదలగు ద్వారా రుణము ఏ సభ్యురాలికి ఏ గ్రూపుకి ఎంత అవసరమో అనేది గ్రామస్థాయిలో ప్రణాళిక తయారు చేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం అధ్యక్షులు వివోలు మండల కోటెడ్ నిర్మలమ్మ ఎఫ్ఎం మేరీబా సీసీలు గురవయ్య కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**వెల్దండ,జూన్,20(జనసముద్రం న్యూస్)**

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం రాహుల్ గాంధీ 56వ పుట్టినరోజుని పురస్కరించుకొని మండల పార్టీ అధ్యక్షుడు హరికిషన్ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కొయ్యల పుల్లయ్య ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మట్ట భరత్ గౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని భరత్ గౌడ్ ఆయన సేవలను కొనియాడారు. రాహుల్ గాంధీ త్వరలో ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో,శివ గౌడ్,ఎండి అఫ్రోజ్, ఎండి సమీర్,సతీష ,శివ,రాజేష్,ప్రవీణ్ ,గౌతమ్ తదితరులు ఉన్నారు



# నేను నాయకుడిని కాదు.. మీ సేవకుడిని”: ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.**





రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా, ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి గ్రామంలో 'రెండేళ్ల కూటమి పాలన విజయోత్సవ' సభను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. తాను రాజకీయ నాయకుడిగా కాకుండా, ప్రజలకు సేవకుడిగా మాత్రమే కొనసాగుతానని స్పష్టం చేశారు. “ఒక కార్మికుడిగా అహర్నిశలు శ్రమిస్తూ, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పథంలో నడిపిస్తాను. మీ కష్టసుఖాల్లో నేను భాగస్వామిని, మీ సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటాను” అని ప్రజలకు భరోసా ఇచ్చారు.గడచిన రెండేళ్ల కూటమి పాలనలో ప్రజలకు అందిన ఫలాలను, జరిగిన అభివృద్ధిని ఈ సందర్భంగా ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో గోపాలపురం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## పారా లీగల్ వాలంటీర్ల నియామకం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 19 ;**
అరెస్టుకు ముందు, అరెస్టు, రిమాండ్ దశలలో అవసరమైన వ్యక్తులకు న్యాయ సహాయం అందించేందుకు మండల న్యాయ సేవా సంఘం, మాచర్ల పారా లీగల్ వాలంటీర్లను వివిధ పోలీస్ స్టేషన్లకు నియమించింది. ఈ మేరకు మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, ప్రధాన సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) ఎస్. శ్రీనివాస కళ్యాణ్ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ, గుంటూరు సూచనల మేరకు జారీ చేసిన ఈ ఉత్తర్వులు 2026 జూలై 1వ తేదీ నుండి తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు అమల్లో ఉంటాయని తెలిపారు. న్యాయ సహాయం అవసరమైన వ్యక్తులు త్వరగా న్యాయం పొందేందుకు, చట్టపరమైన అవగాహన కల్పించేందుకు, ఉచిత న్యాయ సేవలు అందించేందుకు ఈ నియామకాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్లకు కేటాయించిన మాచర్ల అర్బన్ పోలీస్ స్టేషన్ -- షేక్ హుస్సేన్ వలి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ -- ఓరుగంటి చెన్నకేశవ రావు, మాచర్ల రూరల్ పోలీస్ స్టేషన్ -- ఓర్సు లక్ష్మయ్య, దుర్గి పోలీస్ స్టేషన్ -- కొర్ర గోపా నాయక్, షేక్ సుభాని, వెల్దుర్తి పోలీస్ స్టేషన్ , నాగార్జునసాగర్ పోలీస్ స్టేషన్ -- దూదేకుల బడే సాహెబ్ లను పారా లీగల్ వాలంటీర్లు గా నియమించారు. అరెస్టు, రిమాండ్ వంటి కీలక దశల్లో న్యాయ సహాయం అందుబాటులో ఉండేలా ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని న్యాయ సేవా సంఘం అధికారులు తెలిపారు. న్యాయ సహాయం అవసరమైన ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్లలో నియమితులైన పారా లీగల్ వాలంటీర్లను సంప్రదించి సేవలను పొందవచ్చని సూచించారు.

## అక్రమ మద్యం పట్టువేత.

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూన్.19.**






ఆంధ్రప్రదేశ్‌లోని పలు గ్రామాలలో అక్రమ మద్యం తయారీ, అమ్మకాలను ప్రత్యేకంగా లక్ష్యంగా చేసుకున్న ఒక ప్రత్యేక ఆపరేషన్‌ను వివరిస్తుంది.అనధికారిక మద్యం సీసాలను కలిగి ఉండటంతో సహా, అక్రమ మద్యం సంబంధిత నేరాలకు గాను, 2026 జూన్ 19న అధికారులు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఈ దాడుల్లో పాల్గొన్న అధికారులలో విజయవాడ ఎన్‌ఫోర్స్‌మెంట్, కృష్ణా జిల్లా ఈఎస్‌టీఎఫ్, గుడివాడ ఎక్సైజ్ స్టేషన్ల సిబ్బంది ఉన్నారు.గ్రామాల్లో చట్టవిరుద్ధంగా మద్యం తయారు చేయడం లేదా విక్రయించడం కొనసాగిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఒక ఉన్నతాధికారి హెచ్చరించారు.

## చదువే భవిష్యత్తుకు పునాది’

### -- పేద విద్యార్థులకు నేడు నోట్ పుస్తకాల పంపిణీ...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గ ప్రతినిధి.సుబ్రహ్మణ్యం.జూన్.19.**



‘చదువే భవిష్యత్తుకు పునాది’ అనే నినాదంతో మండలంలోని వడ్లమన్నాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వి క్యూబ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుబుక్స్ పంపిణీ కార్యక్రమం శనివారం ఉదయం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ అధినేత పామర్తి వీర రాఘవులు శుక్రవారం విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు విచ్చేయనున్నారని ఆయన పేర్కొన్నారు.

## ‘ఆశ’ స్కీమ్ సభ్యులుగా గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్ నియామకం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ‘ఆశ’ స్కీమ్‌లో ప్యానెల్ న్యాయవాదులుగా సీనియర్ న్యాయవాదులు గాజుల రామమూర్తి, షాహజాన్ పర్వీన్‌లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. ప్రేమలత నియమించారు.
బాల్య వివాహాల నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారిస్తూ వీరు సేవలు అందించనున్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, బాధిత బాలికలకు సహాయం అందించడం, అవసరమైన న్యాయ పరిరక్షణ కల్పించడం, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.
అవసరమైన సందర్భాల్లో తక్షణ చర్యలు చేపట్టేందుకు సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తూ తమ సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు.

## లోక్ సభ లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు




రాష్ట్ర క్రీడా,పాడి పరిశ్రమాభివృద్ధి,పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి అట్లేఆస్ట్ . మక్తల్ లోని మంత్రి క్యాంపు కార్యాలయం లో కాంగ్రెస్ నాయకులు, అభిమానుల మధ్య కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ. దేశంలో కులాలు మతాల పేరుతో విడగొడుతున్న తరుణంలో రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ దాకా 4200 కిలోమీటర్ లు నడిచి భారత్ జోడోయాత్ర ద్వారా దేశ వ్యాప్తంగా ప్రజల ఐక్యత కు కృషి చేశారన్నారు. మనమేంతో మనకంత అనే నినాదంతో జిత్నే అబాది హే ఉత్నే ఇసెదరి మిల్నా చాహియే అని దేశవ్యాప్తంగా బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరగాలనే ఉద్దేశ్యం తో రాష్ట్రం లో కుల గణన చేశామని తెలిపారు. చట్ట సభల్లో ఇంకా అడుగుపెట్టని వెనకబడిన జాతులు ఉన్నాయని, వారి వెనకబాటు తనం పోగొట్టి వారిని అన్నీ రంగాల్లో ఉన్నత స్థాయి కి తెచ్చే విధంగా రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని తెలిపారు. రాహుల్ గాంధీ కి జన్మదిన సందర్బంగా వారికి ఆ భగవంతుడు అన్ని రకాలుగా శక్తిని ఇవ్వాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఒలంపిక్ డే.రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.

తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఏపీ. జితేందర్ రెడ్డి ,పి. మల్లారెడ్డి ఆదేశాల మేరకు జూన్ 23 న,40వ ఒలంపిక్ డే రన్ ను పురస్కరించుకొని, నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21.న ఆదివారం ఉదయము 7 గంటలకు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ నుండి పురవీధుల గుండా ఘనంగా ఒలంపిక్ డే రన్ ను నిర్వహిస్తున్నామని ఒలంపిక్ డే పరుగు నిర్వాహన కమిటీ చైర్మన్ బి.గోపాలం, కన్వీనర్లు సి. అబ్రేషన్, విష్ణువర్ధన్, దామోదర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఒలంపిక్ డే పరుగులో విద్యార్థులు, క్రీడాకారులు, పిడి,పిఈటిలు యువతీ యువకులు, క్రీడాభిమానులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది క్రీడా సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని ఒలంపిక్ డే రన్ ను విజయవంతం చేయాలని ఒలంపిక్ డే రన్ నిర్వాహణ కమిటీ చైర్మన్ బి.గోపాలం, కన్వీనర్లు సి. అమ్రేష్, విష్ణువర్ధన్, దామోదర్ తెలిపారు.

## సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా.ఉండండి 1930కు కాల్ చేయండి జిల్లా ఎస్పీ.

సైబర్ మోసంలో ఆర్థికంగా నష్టపోతే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని నారాయణపేట ఎస్పీ డాక్టర్ వినీత్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. గొలుసుకట్టు వ్యాపారాల జోలికి వెళ్లకూడదని, మోసగాళ్లు చెప్పే మాయమాటలు నమ్మకూడదని హెచ్చరించారు. మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీములో ఏజెంట్లను చేరిస్తే ఎక్కువ మొత్తంలో కమిషన్ వస్తుందని, లాభాలు ఆర్జించవచ్చని మోసగాళ్లు చెప్పే మాటలను నమ్మకూడదని చెప్పారు.

## మంచినీటిని వధా చేయవద్దు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం.జూన్.19.**



గ్రామాల్లో మంచినీటిని వధా చేయకుండా స్వచ్ఛమైన తాగునీటిని ప్రజలకు అందించాలని ఎంపీడీఓ ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. మండలంలోని గాదేపూడి గ్రామంలో ఆయన శుక్రవారం పర్యటించారు. కుళాయిలకు ఎటువంటి లీకేజీ అనేది లేకుండా గ్రామంలో అంతటా తనిఖీ చేసి మరమ్మతులు చేపట్టాలని ఆయన అన్నారు. తాగునీటిలో వాడేటువంటి క్లోరినేషన్ విధానంలో జాగ్రత్త వహించాలని ఆదేశించారు. డోర్ టూ డోర్ చెత్త సేకరణ కార్యక్రమంలో పాల్గొని తడి పొడి చెత్త వేసే విధానాన్ని ఉద్యోగులు, సిబ్బందికి వివరించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనానికి భక్తులకు ముమ్మర ఏర్పాట్లు...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గ ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.19.**



మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని శనివారం దర్శించుకోనున్న భక్తకోటికి శుక్రవారం ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆధ్వర్యంలో స్వామివారికి జరిగే ప్రత్యేక పూజలు, విశేషాభిషాకాలతో పాటు బేడీ ఆంజనేయ స్వామివారి వార్షికోత్సవాలను నిర్వహించేందుకు ఆలయ నిర్వాహకులు కె.బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ దంపతులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. అలాగే వేలాది భక్తులు విచ్చేస్తున్న ఈ ఆలయంలో ఎండలో భక్తులెవరూ ఎలాంటి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు చలువ పందిళ్లతో పాటు మంచినీరు, అన్నసమారాధన ఏర్పాట్లను బాపిరెడ్డి, భాస్కరమ్మ దంపతులు పర్యవేక్షిస్తున్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్ల పంపిణీ...

### ●విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: ప్రధానోపాధ్యాయులు పూర్ణయ్య

**పుల్లలచెరువు,(జనసముద్రం న్యూస్) జూన్ 19**



విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన విద్యా సామగ్రిని అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని పుల్లలచెరువు మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ మెయిన్ పుల్లలచెరువు పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడికొండ పూర్ణయ్య మాట్లాడుతూ, ఎంఈఓ వెంకట భాస్కర్ ఆదేశాల మేరకు విద్యార్థులకు విద్యా కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి అవసరమైన టెక్స్ట్ పుస్తకాలు, బట్టలు,బాగ్,ఇతర విద్యా సామగ్రిని ప్రభుత్వం ఉచితంగా అందించడం ద్వారా విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు కృషి చేస్తోందన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న విద్యా కిట్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని చదువులో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆయన సూచించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా సంక్షేమ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విద్యా కిట్ల పంపిణీని విజయవంతం చేశామని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వం అందించిన విద్యా కిట్ల పట్ల హర్షం వ్యక్తం చేశారు. విద్యా రంగ అభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను పలువురు అభినందించారు.

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తోంది

### ●మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు జూన్ 19 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**






కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. భీమవరంలో కూటమి పాలనలో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సభకు ప్రజల నుంచి విశేషమైన సానుకూల స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని, అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. భీమవరం సభలో ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు లభిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.
కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జిల్లా కలెక్టర్ నాగరాజు పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మాచర్ల విజయోత్సవ సభకు తరలి వెళ్ళిన కారంపూడి టీడీపీ సైన్యం





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, జూన్ 19:**
కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ సభకు పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి పట్టణ టిడిపి మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పలువురుకూటమినాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు మహిళలు తరలి వెళ్ళటం జరిగింది.

## నేడు లక్కీరెడ్డిపల్లె నుండి జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయండి: యనమల మదన్మోహన్



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 19**
మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పిలుపుమేరకు.
కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా.. అభివృద్ధి మరియు సంక్షేమ విజయోత్సవ సభను పురస్కరించుకొని మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఆధ్వర్యంలో..శనివారం ఉదయం 8:00 గంటలకు లక్కిరెడ్డిపల్లె బస్టాండ్ నుండి మాసాపేట సాయి శుభ కళ్యాణ మండపం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది
కావున లక్కిరెడ్డిపల్లి మండలం అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలుగుదేశం మండల అధ్యక్షుడు యనమల మదన్మోహన్ తెలియజేశారు

## లక్కిరెడ్డిపల్లి డిప్యూటీ ఎంపీడివో గా ఎం ఎన్ రజనీష్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ జూన్ 19**
ఈరోజు లక్కిరెడ్డిపల్లి మండలం ఎంపీడీవో ఆఫీస్ లో డిప్యూటీ ఎంపీడీవో గా ఉషారాణి తంబళ్లపల్లెకు ఎంపీడీవో గా ప్రమోషన్ మీద వెళ్ళగా మద్దిరేవుల పంచాయతీ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీగా పని చేస్తున్నటువంటి ఎం న్ .రజనీష్ రెడ్డి డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించడం జరిగినది ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి న్యాయం చేస్తానని, లక్కిరెడ్డిపల్లి మండలం అభివృద్ధిలో తన వంతు పాత్ర ఎప్పుడు ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## విజయోత్సవ సభకు తరలి వెళ్ళిన యర్రబాలెం టీడీపీ సైన్యం



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, జూన్ 19;**
కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్ళ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో మాచర్ల పట్టణంలో శుక్రవారం జరిగిన విజయోత్సవ సభకు వెల్దుర్తి మండలంలోని పట్లవీడు పంచాయతీ యర్రబాలెం గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ నాయకులు రాయంకుల కృష్ణ, నలబోతుల రవి నేతృత్వంలో అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు, మహిళా సంఘాలు తరలి వెళ్లటం జరిగింది.

## పశువేముల గ్రామ నుండి మాచర్ల కు తరలి వెళ్ళిన టీడీపీ కుటుంబ సభ్యులు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల రూరల్, జూన్ 19;**
రెండేళ్ల సుపరిపాలనతో ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న కూటమి ప్రభుత్వానికి, అలాగే మాచర్ల నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేయడానికి, ప్రజా సంక్షేమం అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కూటమి ప్రభుత్వానికి మా సంపూర్ణ మద్దతు అంటూ పి.వెంకట కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో పశువేముల గ్రామ తెలుగు దేశం కుటుంబ సభ్యులు మాచర్ల పట్టణం లో ఏర్పాటు సభ కు తరలి వెళ్ళటం జరిగింది.

## ప్రాథమిక విద్యాభివృద్ధికి దండేపల్లిలో ఫ్రీ ప్రైమరీ కేంద్రం ప్రారంభం






**- విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది:సర్పంచ్ సంపత్**
**- చిన్నారుల విద్యాభివృద్ధికి ఫ్రీ ప్రైమరీ:విద్యాధికారి సత్యనారాయణ**

**ఎల్కతుర్తి జూన్ 19,(జనసముద్రం)**
హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో ఫ్రీ ప్రైమరీ కేంద్రాన్ని సర్పంచ్ గొల్లపల్లి సంపత్ ప్రారంభించారు.
ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అరవింద, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎల్. మనోహర్ నాయక్, మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ పాల్గొన్నారు.ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఫ్రీ ప్రైమరీ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం, చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించి ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ మాట్లాడుతూ చిన్నారుల విద్యాభివృద్ధికి ఫ్రీ ప్రైమరీ కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ఉమా, మల్లయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, కవిత, శ్రీనివాస్, మురళీధర్, మర్రి రవికుమార్, పబ్బు రాజు,
ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గం లో చిచ్చు పెట్టవద్దు, వైసీపీ అరాచక శక్తులకు శివారెడ్డి స్వీట్ వార్నింగ్
## విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు : నవులూరి శివారెడ్డి




నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, జూన్ 19;**
కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మాచర్ల పట్టణంలో ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆధ్వర్యంలో విజయోత్సవ సభను ఏర్పాటు చేయటం మంచి శుభ పరిణామం. అరాచక వైసీపీ శక్తుల నుండి మాచర్ల నియోజకవర్గాన్ని విడిపించి నియోజకవర్గం లో ప్రశాంతత నెలకొల్పిన శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అమరావతి పార్టీ మాచర్ల, సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. కానీ ఇది జీర్ణించుకోలేని వైసీపీ లాంటి అరాచక శక్తులు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గం లో చిచ్చు పెట్టాలని చూస్తున్నాయి. ఇలాంటి వాటికి మన ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి బెదరిపోయే రకం కాదు అని ఈ సందర్భంగా శివారెడ్డి అన్నారు. ఇలాంటి అరాచక శక్తులు నుండి నియోజకవర్గాన్ని ఎలా కాపాడుకోవాలో బ్రహ్మానందరెడ్డి కి బాగా తెలుసు అన్నారు శివారెడ్డి. ఇలాంటి తాటాకు చప్పుల్లకు అదిరిపోయి బెదిరేవాడు కాదు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అని శివారెడ్డి తెలిపారు. మీలాగ ఆయన బెదిరించి సభలకు జనాన్ని తరలించలేదు. ప్రజలే ఆయన ప్రశాంతమైన పరిపాలన చూస్తున్నారు కాబట్టే సభలకు స్వచ్ఛందంగా తరలి వస్తున్నారు అని శివారెడ్డి తెలిపారు.

## కరకగూడెం మండలంలో రూ.11.27 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ అనంతరం రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు







**జనసముద్రం న్యూస్ జూన్ 19**
**బ్యూరో చీఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**
పినపాకనియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు కరకగూడెం మండలానికి చెందిన 23 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.11,27,000 పద కొండు లక్షల ఇరవై ఏడువేల రూపాయ లువిలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటోందన్నారు. ప్రజల అవసరాల సమయంలో ప్రభుత్వం అండగా నిలుస్తూ, వైద్య ఖర్చులు మరియు ఇతర అత్యవసర అవసరాలకు సహాయం అందిస్తోందని తెలిపారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.
అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ గారి జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో యువత, రైతులు, పేదలు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాహుల్ గాంధీ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆయనచేస్తున్నపోరాటంఅందరికీ స్ఫూర్తిదాయకమని అన్నారు.
ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి ఎర్ర సురేష్, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగబండి వెంకటేశ్వర్లు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు చౌలం కేశవరావు, మాజీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు పాల్గొన్నారు.
అలాగే కరకగూడెం సర్పంచ్ పోలెబోయిన సుజాత, రేగళ్ల సర్పంచ్ బాడిశ పార్వతి, పద్మాపురం సర్పంచ్ తోలెం రమేష్, చొప్పాల సర్పంచ్ తోలెం సావిత్రి, గొల్లగూడెం సర్పంచ్ ఏళ్లబోయిన ముత్తమ్మ, కొత్తగూడెం సర్పంచ్ ఎర్రం పొట్టయ్య, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు, అభిమానులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాప్రభూ అద్వాన రోడ్డుకు మట్టి మర్మత్తులైన చేయండి.

**-మెకలిలోతు గుంతలు, ఆపై నీరు నిల్వతో నీటిమయం.**
**-పాదచారులు సైతం సంచరించ లేని విధంగా అవస్థలు.**
**-తీవ్ర ఇక్కట్లలలో ప్రజలు.**



**కుందుర్పి జూన్, 19,జనసముద్రం న్యూస్:**
మండల పరిధిలోని కుందుర్పి నుంచి బొమ్మ జ్జపల్లి,బి.కొత్తూరు గ్రామాలకు పాదచారులు సంచరించడానికి వీలులేని విధంగా ఇబ్బందిగా మారిందని ,ఇకనైన తమకు తారు రోడ్డు వేయక పోయిన సరే కనీసం మట్టివేసేలా మర్మమత్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని మహప్రభుఅని అధికారులును ఆయా గ్రామస్థులు శరణు శరణు అంటు వేడుకొంటున్నారు.
ఈ రోడ్డు గుంతలమయం ,మెకలి లోతున నీరు నీల్వతో రోడ్డు మరింత అధ్వాన్నంగా తయారైందని జనులు ఆందోళన చెందుతున్నారు. దింతో పలు ఏళ్ళుగా ప్రజలు తీవ్ర -ఇక్కట్లుతప్పలేదని మదన పడుతున్నారు.
ఈ రోడ్డు దుస్థితిని పట్టించుకొనే వారు లేరు. ఈరహదారిలో ఆరు కిలోమీటర్ల దూరం ప్రయాణం ప్రజలుకు ద్విచక్ర వాహనం రహదారులో చేయలాంటే నరకయాతన తప్పదుమరి . తరచు ఈ రోడ్డులో వాహనాలు రాకపోకలు అదుపు తప్పి ప్రమాదాలు చోటు చేసుకున్నాయి దాఖలు అనేకం ఉన్నాయి అని బి,కొత్తూరు గ్రామం వాసులు మహిళలును మనం సినీయర్ జర్నలిస్ట్ తో వాపోయారు. ఇంతక మునుపు ఓ ప్రవైట్ బస్సు వాహనం సంచరించేది.రోడ్డు సౌకర్యం సరిలేక ఆటోలు సైతం బస్సులు రావు. ఎవ్వరికైన అనారోగ్యంతో బాధపడుతున్న వైద్యచికిత్స కోసం వైద్యశాలకుసంచరించడానికి పరిస్థితి వర్ణణాతీతంగా నెలకొంది పౌరులు ఆవేదన వ్యక్తంచేశారు. అధికారులు,పాలకులు , ప్రజాప్రతినిధులు పాడైన రోడ్డు మర్మత్తులు పైన దృష్టి సారించివారు లేక పోగా ఆయ గ్రామ ప్రజలు విసుగు చెందారు. స్వాతంత్ర్యం సిద్దించి నేటికీ ఏడు దశాబ్దాల గడిచి వెళ్లిన నేటికి రహదారులు అభివృద్ధికి నోచుకోనలేక కుంటపడినదని చెప్పడాని ఈ బి.కొత్తురు. కుందుర్పి రోడ్డు తార్కాణం అని చెప్పారు. మన కళ్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు వారు ఈ రోడ్డు మర్మత్తులుకు చర్యలు తీసుకోవాలని ఆయ గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేశారు. ఇకనైనా పాలకులు సంబందిత అధికారులు స్పందించి వెంటనే కుందుర్పి-బి, కొత్తూరు కు తారు రోడ్లు కాకపోయిన, ప్రత్యామ్నాయంగా కనీసం మట్టి రోడ్డుకు మట్టివేసేలా మర్మమత్తులు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పసుపు హిట్టుతో కాక్రోచులను తరిమికొడతాం :- ఎమ్మెల్యే జూలకంటి







**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 19;**
పులి అని చెప్పుకునే జగన్ రెడ్డి నేడు కాక్రోచ్ మాదిరిగా తయారయ్యాడని, పసుపు హిట్ కొట్టి మరి, రాష్ట్రం నుంచి తరిమి కొడతామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రూ. 1732 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి, రూ. 650 కోట్ల సంక్షేమాన్ని ప్రజలకు అందించామని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు. సంక్షేమాన్ని, అభివృద్ధిని కలిపి అభివృద్ధిగా లెక్కలో చూపటం పిన్నెల్లి మోసపూరిత విధానాలకు నిదర్శనం అన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉండాలని ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్, భూ సేకరణకు రూ. 78 కోట్ల నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. వరికపూడిశెల నిర్మించుకుంటే పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటానని అనాడే చెప్పానని.., ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న పిన్నెల్లి సన్నాసి సిగ్గులేకుండా ఇంకా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ జీవితం కన్నా, ప్రజాసేవే తనకు ముఖ్యమని చెప్పారు. ప్రజా శ్రేయస్సుకు కట్టుబడి తన రాజకీయ జీవితం ఉంటుందని వెల్లడించారు.
ఈ విజయోత్సవ సభా కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, శ్రేణులు పాల్గొన్నారు.

# ఇంటి నివేశ స్థలాలలో బాధితులకు న్యాయం చేస్తాం.

- కళ్యాణదుర్గం ఆర్డీవో, జి, వసంత బాబు బాధితులకు హామి.
- శీగల పల్లి గ్రామాన్ని సందర్శించిన ఆర్,డి,ఓ..



కుందుర్పి, జూన్ 19,జనసముద్రం న్యూస్ :
మండల పరిధిలోని శీగపల్లి గ్రామంలో దళితులకు ఇచ్చిన ఇంటి నివేశ స్థలాలు పట్టాలు విషయంలో బాధితలుకు న్యాయం చేస్తామని, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి, ఆర్డీవో, జి, వసంత బాబు హామీ ఇచ్చారు.బుధువారం మండల పరిధిలోని మలయనూరు పంచాయతీలోని మజార శీగలపల్లి గ్రామంలోదళితులుకు ఇంటి నివేశ స్థలాలను ఇచ్చిన స్థలాన్ని ఆర్టీవో జీ,వసంత కుమార్,కుందుర్పి తహశీల్దార్,దాసరి, ఓబులేసు,మలయనూరు విఆర్ఓ, శ్రీనివాసులు, సందర్శించి నిశితంగా పరిశీలించారు. ఆ మలయనూరు రెవెన్యూ గ్రామంలో సర్వే నంబర్
130-3లెటరులో 6-40సంట్లు పైకిగాను ,ఓక్కొక్కరికి 2సెంట్లు చొప్పున 9మంది దళితులుకు 18సెంట్లును విస్తీర్ణంను 2023లో శీగలపల్లి గ్రామంలో 9 మందికి దళితలుకు ఇంటి నివేశ స్థలాలను పట్టాలు మంజూరు చేశారు. అయితే అప్పట్లో దళితులు ఆర్థిక పరంగా వెనక బడడం, ప్రభుత్వ మంజూరు చేసిన పక్కా ఇల్లు మంజూరు కాకపోవడం, కారణాలతో వారు పక్కా ఇళ్ళును నిర్మించకొ లేక పోయారు.

తద్వారా ఈ స్థలం విషయంలో శీగలపపల్లి గొల్ల, నాగప్ప, మరియు దళితులకు ఇరువురికి వివాదస్పదం అయినది.ఈ విషయంలో స్థానిక పోలీసు స్టేషన్ లో ఇరువర్గాలు వారిపైన కేసులును సైతం నమెదు చేసు కొన్నారు.
అయితే శీగలపల్లి గ్రామంలో వుండు గొల్ల , నాగప్ప ఈ స్థలం మా స్వాధీన అనుభవంలో కలదని,మిరు అధికారులు ఏలా దళితులుకు మాస్థలంలోను ఇంటి పట్టాలును దళితులుకు తొమ్మిది మందికి ఏలా ఇచ్చారని, ఇవ్వకూడదుని అభ్యంతరంను అప్పటిలో నాగప్ప వ్యక్తం చేశారు అప్పటిలోను .ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్,దాసరి, ఓబులేసు, యస్,ఐ,జి, మహేష్, పోలీసులు, మలయనూరు, ఓబళేషు,విఆర్ఏ, సర్వే అధికారులు, టిడిపి నాయకులు, ఆ గ్రామస్తులు, దళితులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి & ఎస్వీఆర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరుగనున్న
## నేడు ఉచిత కంటి మరియు ఇతర సమస్యల వైద్య శిబిరం




జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, జూన్ 19;
మాచర్ల పట్టణం లో నేడు కృష్ణవేణి, ఎస్వీఆర్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఉచిత కంటి మరియు ఇతర సమస్యల పరీక్షల శిబిరం ఉదయం 11గం.ల నుండి మధ్యాహ్నం 3గం.ల వరకు హైదరాబాద్ వారిచే జరుగును. కావున మాచర్ల మరియు పరిసర ప్రాంతాల వారు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థలం : ఎస్వీఆర్ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా, ఎమ్.జి.ఎమ్ కాంప్లెక్స్, మాచర్ల. ఈ శిబిరంలో కంటి మచ్చల క్షీణత, ఆప్టిక్ న్యూరోపతి, కంటినీటి కానులు, దూర దృష్టి లోపం, సమీప దూర దృష్టి లోపం, నిరంతర పొడి కన్నుల కండ్ల కనకలు మరియు సాధారణ చికిత్సలైన కీళ్ల వాతం, కీళు క్షీణించటం, వెన్నుముక సంబంధిత సమస్యలు, జ్ఞాపకశక్తి సమస్యలు, వెన్ను నరాల నొప్పి, ఉబ్బిన నరాలకు పవన్ కుమార్, డా.కృష్ణదాస్ సి.ఎన్ వారిచే పరిష్కారం చూపబడును. మరిన్ని వివరాలకు.. శ్రీథరియం ఆయుర్వేదిక్ ఐ క్లినిక్ మరియు పంచకర్మ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్, ఫస్ట్ ఫ్లోర్, మెజిస్టిక్ హైట్స్, చిరాగ్అలీ లైన్, హబిడ్స్, హైదరాబాద్, 7034020977, 7034020877 నెంబర్ లలో సంప్రదించగలరని తెలియజేశారు.

# రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ






మార్కాపురం, జూన్ 19 (జన సముద్రం)
లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ 56వ జన్మదిన వేడుకలను మార్కాపురం పట్టణంలోని స్ఫూర్తి వెల్ఫేర్ సొసైటీలో ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో దివ్యాంగ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, బిస్కెట్లు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ షేక్ మహబూబ్ వలి మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న నాయకుడని అన్నారు.
నిరుద్యోగం, పేదరికం, ధరల పెరుగుదల వంటి సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారని పేర్కొన్నారు.
దేశ అభివృద్ధికి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం అత్యంత అవసరమని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలపై తీవ్ర భారం పడుతోందని విమర్శించారు. ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కాపురం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, నాయకులు షేక్ ఇమ్రాన్, షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సకాలంలో సాగునీరు, ఎరువులు, విత్తనాలు అందేలా చూడాలని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి కు శివారెడ్డి విజ్ఞప్తి



జూలకంటి బ్రహ్మానందరెడ్డి,
మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులు.



నవులూరి శివారెడ్డి,
అమరావతి పార్టీ మాచర్ల,
సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి.

జనసముద్రంన్యూస్, మాచర్ల నియోజకవర్గం, జూన్ 19;
రైతులు వ్యవసాయ పనులకు సమాయత్తం కాబోతున్న నేపథ్యంలో మాచర్ల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని రైతులకు సకాలంలో ఎరువులు, విత్తనాలు,
సాగునీరు అందేలా చూడాలని మాచర్ల నియోజకవర్గం శాసనసభ్యులైన జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి అమరావతి పార్టీ మాచర్ల,సత్తెనపల్లి అసెంబ్లీ స్థానాల ఎమ్మెల్యే అభ్యర్థి నవులూరి శివారెడ్డి విజ్ఞప్తి చేశారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండాలంటే ముందుగా వారికి సాగునీరు అందేలా చూడాలని, పంటలకు అవసరమైన నాణ్యమైన విత్తనాలను, ఎరువులను కూడా అందేలా సహకరించాలని శివారెడ్డి ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ని కోరారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి -ఎంఈఓ డాక్టర్ బ్రహ్మయ్య





ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, జూన్ 19:
ప్రభుత్వం నిర్దేశించిన అకడమీక్ క్యాలెండర్ ప్రకారము సిలబస్ సకాలంలో ఉపాధ్యాయులు పూర్తిచేసి నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఒంటిమిట్ట మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. ఆయన శుక్రవారం ఒంటిమిట్ట మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాచపల్లి, ప్రాథమిక పాఠశాలలు రాచ గుడిపల్లి మెయిన్, రాచగుడిపల్లి హరిజనవాడ, ఇబ్రహీంపేట, నరసన్న గారి పల్లి లను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, సమరూప దుస్తులు పాఠశాలలకు పంపిణీ పై తనిఖీ చేశారు. పాఠశాల లోని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్రా సామాగ్రి అందాయా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమము కింద పాఠశాల అవసరాలకు అత్యవసర పనులను స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సహకారంతో చేపట్టాలని వారికి సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని రాచగుడిపల్లి లో పరిశీలించారు. వంటకాల రుచులను చూశారు. సమగ్ర శిక్ష కింద నరసన్న గారి పల్లి ప్రాథమిక పాఠశాలలో మంజూరై నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. నాణ్యత తో నిర్మించాలని వారికి సూచించారు. బాల్య వివాహాలపై జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రాచపల్లి లో 9, 10 తరగతులు చదువుతున్న విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. బాల్యవివాహాలు చేసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వారికి వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే సంబంధిత అధికారణలకు సమాచారాన్ని ఇవ్వాలని వారికి తెలియజేశారు..

# పీఎం జన్మన్ హౌసింగ్ బిల్లుల కోసం ఏడాదిగా ఎదురుచూపులు

జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్, తేది.జూన్ 19
అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం, భూదరాళ్ల పంచాయతీ పరిధిలోని దూరపాలెం గ్రామానికి చెందిన పలువురు పీఎం జన్మన్ హౌసింగ్ లబ్ధిదారులు తమ ఇళ్ల నిర్మాణ బిల్లులు ఇప్పటికీ విడుదల కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
గ్రామానికి చెందిన మర్రి బంగారి, మర్రి మిత్తో, మర్రి చిన్నబ్బాయి, మర్రి లక్ష్మి, మర్రి సత్తిబాబు, గమ్మెల లక్ష్మి తదితరులకు పీఎం జన్మన్ హౌసింగ్ పథకం కింద ఇళ్ల మంజూరు జరిగినట్లు తెలిపారు. హౌసింగ్ అధికారి జే ఇ గోవిందరావు సూచన మేరకు త్వరగా బేస్‌మెంట్‌లు నిర్మించుకోవాలని చెప్పడంతో, ఉన్న ఇళ్లను తొలగించి వడ్డీకి డబ్బులు తెచ్చుకొని 2025 జూన్ నెలలో సొంత ఖర్చులతో బేస్‌మెంట్‌లు నిర్మించుకున్నామని లబ్ధిదారులు తెలిపారు.
అయితే నిర్మాణం పూర్తి చేసి ఏడాది గడిచినా ఇప్పటివరకు బిల్లులు తమ బ్యాంకు ఖాతాల్లో జమ కాలేదని వారు వాపోయారు. ఈ విషయమై పలుమార్లు హౌసింగ్ కార్యాలయం చుట్టూ తిరిగినా, బ్యాంకు ఖాతాలకు సంబంధించిన సాంకేతిక కారణాల వల్ల బిల్లులు రిజెక్ట్ అయ్యాయని అధికారులు తెలిపినట్లు చెప్పారు.ఇటీవల ఆధార్, మొబైల్ నంబర్ లింక్ చేయించి ఓటీపీలు కూడా తీసుకున్నారని, ఖాతాల పరిశీలన కోసం అలా చేశామని అధికారులు చెప్పినట్లు లబ్ధిదారులు పేర్కొన్నారు.
మరోవైపు, పీడీ కార్యాలయం నుంచి కూడా ఖాతాల మార్పుల ప్రక్రియ జరుగుతోందని సమాచారం అందిందన్నారు.ఈ విషయంపై హౌసింగ్ అధికారి జే ఇ గోవిందరావును సంప్రదించగా, తన పరిధిలో బిల్లుల ప్రక్రియ పూర్తిచేశానని, ఇకపై సంబంధిత ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించినట్లు లబ్ధిదారులు తెలిపారు. ఏడాదిగా బిల్లుల కోసం ఎదురుచూస్తున్న తమకు వెంటనే న్యాయం చేసి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని బాధితులు






ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# ఏలూరులో 24న మెగా జాబ్‌మేళా:-ఏలూరు ఎమ్మెల్యే
## 950 ఉద్యోగాలకు అవకాశం

జనసముద్రం న్యూస్,ఏలూరు సిటీ,జూన్ 19
రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. ఈ నెల 24న ఏలూరులోని సర్ సీఆర్ రెడ్డి కళాశాలలో నిర్వహించనున్న జాబ్‌మేళా పోస్టర్లను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు.
ఇప్పటివరకు ఏలూరు నియోజకవర్గంలో ఐదు జాబ్‌మేళాలు నిర్వహించి సుమారు 680 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని తెలిపారు.
ఆరో విడతగా నిర్వహించనున్న ఈ జాబ్‌మేళాలో 13 కంపెనీలు పాల్గొని 950 ఉద్యోగాలను అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు.
నిరుద్యోగ యువత ముందస్తుగా తమ పేర్లను నమోదు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం






చేసుకోవాలని ఆయన సూచించారు.సర్ ప్రక్రియపై అపోహలు వద్దు ఎస్ఐఆర్ ప్రక్రియ ద్వారా కొన్ని వర్గాలకుఅన్యాయం జరుగుతోందంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ పారదర్శకంగా కొనసాగుతోందని, అర్హులైన ప్రతి ఓటరికి ఓటు హక్కు భద్రంగా ఉంటుందని తెలిపారు.
ఓటర్లెవ్వరూ అపోహలకు గురికావద్దని, ప్రక్రియపై ఏవైనా సందేహాలు ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చని ఎమ్మెల్యే సూచించారు. ప్రజల్లో అనవసర ఆందోళనలు సృష్టించే ప్రచారాలకు దూరంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

# దివ్యాంగులకు అండగా మండవ చారిటబుల్ ట్రస్ట్

జనసముద్రం న్యూస్, జూన్ 19 పల్నాడు జిల్లా ప్రతినిధి
కారంపూడి ఎస్సీ మాదిగ కాలనీలో మంచంలో నుండి కిందికి దిగి నడవలేని ఆంట్రగడ్డ యేసయ్య కుమార్తె వికలాంగురాలు కుటుంబం ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి తెలుసుకున్న మండల చారిటబుల్ ట్రస్ట్ యేసయ్య కుటుంబాన్ని కలిసి వారిని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని మండవా చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి తెలియజేసి ఆ కుటుంబానికి 10 వేల రూపాయలను అందజేశారు. అలాగే వారి కుటుంబానికి కావాల్సిన నిత్యవసర సరుకులను మండల చారిటబుల్ ట్రస్ట్ బృందం ద్వారా అందజేస్తామని తెలిపారు. అలాగే అదే కాలనీలో నివసిస్తున్న పల్చూరు జైరావు కుమారుడు





అంగవైకల్యంతో ఇబ్బంది పడుతున్న సంగతి తెలుసుకొని వారి కుటుంబాన్ని కలిసి జైరావు కుటుంబ ఖర్చుల నిమిత్తం 10 వేల రూపాయలు మండవ రవి అందజేశారు. తదునంతరం ఆయన మాట్లాడుతూ అంగవైకల్యంతో బాధపడుతున్న వారి మనసుకు ఆనందం కలిగేలా వారి కుటుంబ సభ్యులు వారిని జాగ్రత్తగా చూసుకుంటే వారు సంతోషంగా ఉంటారని వారి మానసిక బాధను మరిచిపోయి ఆనందంగా జీవిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చ్ దైవజనులు, సంఘస్తులు, దుర్గి మండలం ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారావు, తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు జూన్ 19 జనసముద్రం
పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తోంది
## మంత్రి నిమ్మల రామానాయుడు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. భీమవరంలో కూటమి పాలనలో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సభకు ప్రజల నుంచి విశేషమైన సానుకూల స్పందన లభించిందని ఆయన తెలిపారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని, అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. భీమవరం సభలో ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు లభిస్తోందని,
భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.
కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జిల్లా కలెక్టర్ నాగరాజు పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# దివంగత జడ్పీటీసీ వారా నూకరాజు గృహానికి విచ్చేసిన ఎంపీ గుమ్మడి తనుజా రాణి

## కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబ సభ్యులు.

**జిల్లా ఇంచార్జి జనసముద్రం న్యూస్.తేది జూన్ 19**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలానికి చెందిన దివంగత జడ్పీటీసీ వారా నూకరాజు కుటుంబాన్ని అరకు పార్లమెంట్ సభ్యురాలు గుమ్మడి తనుజా రాణి మర్యాదపూర్వకంగా సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కొయ్యూరు మండలం,రాజేంద్రపాలెం గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో నిర్మించిన బస్సు షెల్టర్‌ను దివంగత జడ్పీటీసీ వారా నూకరాజు స్మారకార్థం అంకితం చేయడంపై కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ ఎంపీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కొయ్యూరు మండలంలో వరుసగా మూడు సార్లు జడ్పీటీసీ సభ్యునిగా ప్రజల ఆశీర్వాదాలతో ఎన్నికై, గిరిజన ప్రాంత అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి



చేసిన నాయకుడు వారా నూకరాజు అని వారు గుర్తు చేసుకున్నారు. ప్రజా సేవనే ధ్యేయంగా తీసుకుని అనేక గ్రామాల అభివృద్ధికి తన వంతు కృషి చేసిన ఆయన సేవలను గుర్తిస్తూ బస్సు షెల్టర్‌కు ఆయన పేరు అంకితం చేయడం తమ కుటుంబానికి గౌరవకరమైన విషయమని పేర్కొన్నారు.

ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడికి వైఎస్సార్సీపీ ప్రభుత్వం, పార్టీ నాయకత్వం అందించిన ఈ గౌరవం తమ కుటుంబానికి మరింత ధైర్యాన్ని, ఆనందాన్ని కలిగించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. ముఖ్యంగా ఎంపీ గుమ్మడి తనుజా రాణి స్వయంగా వచ్చి కుటుంబాన్ని పరామర్శించడం, వారి సేవలను స్మరించుకోవడం పట్ల వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, మాజీ సర్పంచ్ నేమని నూకాలమ్మ, బిత్తిరి కళ్యాణ్, వైఎస్సార్సీపీ మండల కార్యదర్శి వారా నూకరాజు (పండు), నేమలి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల పట్టణంలో దద్దరిల్లిన విజయోత్సవ సభ..!

**- దిగ్విజయ ర్యాలీలో కదంతొక్కిన జన సంద్రోహం..!**
**- కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనకు నిరాజనాలు..!**
**- బెబ్బులి పులి బ్రహ్మనందరెడ్డి కి బ్రహ్మరథం చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**
**- తండ్రికి తగ్గ తనయుడు జేబీఆర్ ఎమ్మెల్యే చదలవాడ**
**- పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరింది ఎమ్మెల్యే భాష్యం**
**- పసుపు హిట్ తో కాక్రోచ్ లను తరిమికొడతాం - ఎమ్మెల్యే జూలకంటి**









**జనసముద్రంన్యూస్, మాచర్ల, పల్నాడు జిల్లా, జూన్ 19:**

కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన దిగ్విజయంగా ముగిసిన సందర్భంగా పట్టణంలోని శ్రీనివాస మహల్ సెంటర్, మెయిన్ రోడ్డులో రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం పేరుతో శుక్రవారం నిర్వహించిన విజయోత్సవ సభా జనసంద్రోహంతో దద్దరిల్లింది. ముందుగా వెల్దుర్తి నుంచి వేలాది ద్విచక్ర వాహనాలు, వందలాది ట్రాక్టర్లు, కార్లలో వచ్చిస్థానిక శ్రీశైలం రోడ్డులోని పెద్దాంజనేయస్వామి వారి దేవస్థానంలో అభయాంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నుంచి ఇసుకెస్తే రాలనంత జనసంద్రోహం నడుమ భారీ ర్యాలీ తీశారు. కిలో మీటర్ వరకు సాగిన నాలుగు గంటల సమయం పట్టగా పసుపు, ఎరుపు, కాషాయం జెండాలు ర్యాలీలో రెపరెపలాడాయి. డీజే మోతలు, కోలాటాలు, డప్పువాయిద్యాల నృత్యాలతో పట్టణ పురవీధులు మారుమోగాయి. కోలాహలంగా సాగుతున్న ర్యాలీలో గజమాలతో కూటమి పార్టీల శ్రేణులు అతిరథ మహారథులకు స్వాగతం పలికారు. రింగ్ రోడ్డు సెంటర్, నాగార్జున కళామందిరం మీదిగా ర్యాలీ శ్రీనివాస మహల్ సెంటర్ వద్దనున్న బహిరంగ సభ వేదిక వద్దకు సాగింది. టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావుగారి విగ్రహానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ జోడితో అన్ని ప్రభుత్వ రంగాలు ఉన్నతంగా ముందుకు పోతున్నాయని నేతలు కొనియాడారు.

**బెబ్బులి పులి బ్రహ్మరెడ్డికి బ్రహ్మరథం ఛీప్ విప్ జీవీ**

మాచర్ల నియోజకవర్గంలో గత వైసిపి అరాచక శక్తులపై తిరగబడి ప్రజలను రక్షించిన బెబ్బులిపులి బ్రహ్మారెడ్డికి నేడు బ్రహ్మరథం పట్టారని వినుకొండ ఎమ్మెల్యే ప్రభుత్వ ఛీప్ విప్ జీవి ఆంజనేయులు కొనియాడారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో అభివృద్ధిసంక్షేమంవిజయపథంలోముందుకుపోతుందని వివరించారు.

సూపర్ సిక్స్ పథకాలు అమలు,రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు చూసి విజయోత్సవ ర్యాలీలకు ప్రజల తరలివస్తున్నారని తెలిపారు. పిన్నెల్లి దౌర్జన్య పై గలమెత్తి, ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి, ప్రజా విజయంతో నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని చెప్పుకొచ్చారు.

అభివృద్ధికి చిరునామాగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని,ఇచ్చిన ప్రతి హామీలకు మించి సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తుందని గుర్తు చేశారు.

**తండ్రికి తగ్గ తనయుడు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఎమ్మెల్యే చదలవాడ**

మాజీ శాసన సభ్యులు దివంగత జూలకంటి నాగిరెడ్డికి తగ్గ తనయుడు ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అని నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు అన్నారు. పిన్నెల్లి సైకో సైన్యంపై యుద్ధం చేసి మరి,తెలుగుదేశం పార్టీని గెలిపించిన ప్రజలకు జూలకంటి ప్రశాంత జీవనాన్ని అందుస్తున్నారని చెప్పారు. కుప్పం తో సమానంగా మాచర్ల నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నాడు. 175 నియోజకవర్గాలు ఎవరికైనా సీటు ఉంటుందో లేదో తెలియదు కానీ, మాచర్ల నియోజకవర్గానికి బ్రహ్మారెడ్డి ఎప్పుడూ ఎమ్మెల్యే గానే ఉంటారని జ్యోష్యం చెప్పారు.

**పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరింది - ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి పిచ్చి పరాకాష్టకు చేరిందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారం కోల్పోయిన పిన్నెల్లి సోదరులకు మదం తగ్గలేదని మండిపడ్డారు. ప్రజలను చిత్రహింసలు పెట్టి, రాజకీయ పబ్బం గడిపే నీచులకు ఏం తెలుసు ప్రజాస్వామ్యం విలువ అని విమర్శించారు. ప్రజల మనిషిగా బ్రహ్మారెడ్డి అభివృద్ధి వైపు పయనిస్తున్న తీరు ప్రశంసనీయమన్నారు.

**పసుపు హిట్టుతో కాక్రోచులను తరిమికొడతాం - ఎమ్మెల్యే జూలకంటి**

పులి అని చెప్పుకునే జగన్ రెడ్డి నేడు కాక్రోచ్ మాదిరిగా తయారయ్యాడని, పసుపు హిట్ కొట్టి మరి, రాష్ట్రం నుంచి తరిమి కొడతామని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రూ. 1732 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టి, రూ. 650 కోట్ల సంక్షేమాన్ని ప్రజలకు అందించామని చెప్పడానికి ఎంతో గర్వంగా ఉందన్నారు. సంక్షేమాన్ని,అభివృద్ధిని కలిపి అభివృద్ధిగా లెక్కలో చూపటం పిన్నెల్లి మోసపూరిత విధానాలకు నిదర్శనం అన్నారు. వరికపూడిశెల ప్రాజెక్టు నిర్మాణానికి కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉండాలని ఇప్పటికే ఫారెస్ట్ క్లియరెన్స్, భూ సేకరణకు రూ. 78 కోట్ల నిధులను విడుదల చేశారని గుర్తు చేశారు. వరికపూడిశెల నిర్మించుకుంటే పూర్తిగా రాజకీయాలకు దూరంగా ఉంటానని అనాడే చెప్పానని.., ప్రాజెక్టును కచ్చితంగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న పిన్నెల్లి సన్నాసి సిగ్గులేకుండా ఇంకా రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రాజకీయ జీవితం కన్నా, ప్రజాసేవే తనకు ముఖ్యమని చెప్పారు. ప్రజా శ్రేయస్సుకు కట్టుబడి తన రాజకీయ జీవితం ఉంటుందని వెల్లడించారు. ఈ విజయోత్సవ సభా కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తోంది

## మంత్రి నిమ్మల రామానాయుడు

**పాలకొల్లు జూన్ 19 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి దిశగా వేగంగా పయనిస్తోందని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. భీమవరంలో కూటమి పాలనలో రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన సభకు ప్రజల నుంచి విశేషమైన సానుకూల స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని, అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా పలు కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. భీమవరం సభలో ప్రజల భాగస్వామ్యం ప్రభుత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని మంత్రి అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు ప్రజల మద్దతు లభిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.

కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉపాధి అవకాశాల






కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ జిల్లా కలెక్టర్ నాగరాజు పశ్చిమగోదావరి జిల్లా ఎమ్మెల్యేలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగించి ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగని రహదారి విస్తరణ

## ట్రాఫిక్ గుప్పెట్లో పట్టణ ప్రజలు




**భీమవరం జూన్ 19 జనసముద్రం**
**పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

భీమవరం పట్టణంలోని డీమార్ట్ సమీప ప్రధాన రహదారి విస్తరణ పనులు ఏళ్లుగా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారు. గతంలో రహదారి విస్తరణ కోసం అధికారులు రహదారి పక్కన ఉన్న ఆక్రమణలను బలవంతం గా తొలగించినప్పటికీ, ఆ తర్వాత పనులు ముందుకు సాగకపోవడం పట్ల స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. రహదారి విస్తరణ కోసం ఖాళీ చేసిన స్థలాలు ప్రస్తుతం నిరుపయోగంగా మారగా, కొన్ని చోట్ల నిర్మాణ సామగ్రి పేరుకుపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. డీమార్ట్ ప్రాంతం భీమవరంలోని అత్యంత రద్దీ ప్రాంతాల్లో ఒకటిగా ఉండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి.



రహదారి విస్తరణ పూర్తయితే ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని స్థానికులు పేర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న విస్తరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# చిట్టెంపాడు పాఠశాలలో విద్యార్థులకు నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ



**జిల్లా ఇంచార్జి జన సముద్రం న్యూస్.తేది జూన్ 19**

అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలం చిట్టెంపాడు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.చిన్నబ్బాయి ఆధ్వర్యంలో విద్యార్థులకు నూతన విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పుస్తకాల ప్రాముఖ్యతను వివరించి, పాఠ్యపుస్తకాలను సక్రమంగా వినియోగించుకొని విద్యలో రాణించాలని ప్రధానోపాధ్యాయులు సూచించారు.ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యా సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతిరోజూ పాఠశాలకు హాజరై క్రమశిక్షణతో చదువుకోవాలని స్కూల్ చైర్మన్ ప్రదీప్ కుమార్ సూచించారు. కొత్త పుస్తకాలు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల మాజీ చైర్మన్ చిన్నబ్బాయి, ఆర్టీఐ న్యూస్ రిపోర్టర్ చంటి, పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీను మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రేపు.మనం అందరం యోగా చేద్దాం..

## ద్వారకాతిరుమల ఆలయ ఈవో ఆహ్వానం.



ద్వారకా తిరుమల ఆలయ ఈవో వి త్రినాధరావు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా జూన్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. సమాజంలో శారీరక, మానసిక మరియు ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో, శేషాచల కొండపై గల 'పద్మాలయ కళ్యాణ మండపము' నందు ఈ నెల 7వ తేదీ నుండి ప్రతిరోజూ ఉదయం 7:00 నుండి 8:00 గంటల వరకు యోగా శిక్షణ తరగతులు కొనసాగుతున్నాయి.అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో భాగంగా, ఈ నెల 11వ తేదీన ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.జె. అభిషేక్ గౌడ్ శేషాచల కొండపై ఉన్న 'అనివెట్టి మండపము'లో 'యోగాంధ్ర' కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 10 మంది యోగా మాస్టర్లు, శిక్షకులతో పాటు సుమారు 650 మంది యోగా అభ్యాసకులు పాల్గొని ఆసనాలు వేశారు. ఆదివారం ప్రపంచ యోగా దినోత్సవం సందర్భంగా, జూన్ 21న శేషాచల కొండపై గల అనివెట్టి మండపములో ఉదయం 7:00 గంటలకు భారీ స్థాయిలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా యోగా అభ్యాసకులు పాల్గొంటారని ఈవో తెలిపారు."యోగా మన జీవనశైలిలో భాగం కావాలి" అని కోరుతూ, ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి ఆలయ సిబ్బంది, గ్రామ ప్రజలు, సేవాదళ సభ్యులు, పాఠశాల విద్యార్థులు మరియు భక్తజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని, యోగా ప్రాముఖ్యతను చాటాలని ఆలయ ఈవో వేంద్ర త్రినాథరావు కోరారు.

# ఎన్యూమరేషన్ ప్రక్రియలో ప్రజలందరూ

## అధికారులకు సహకరించాలి: తాసిల్దార్ సుబ్బారావు



**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**జూన్ 19 ద్వారకాతిరుమల ప్రతినిధి.**

ప్రభుత్వ ఎన్యూమరేషన్ ప్రక్రియను పారదర్శకంగా, సకాలంలో పూర్తి చేసేందుకు మండల ప్రజలందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించాలని ద్వారకాతిరుమల తాసిల్దార్ సుబ్బారావు కోరారు.

శుక్రవారం ఆయన మాట్లాడుతూ...

ఈప్రక్రియకు సంబంధించి గ్రామస్తులు అనుసరించాల్సిన నియమాలను స్పష్టం చేశారు. ఎన్యూమరేషన్ ఫామ్ నింపే సమయంలో ప్రతి ఒక్కరూ తమ పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోను తప్పనిసరిగా జత చేయాలి.బి.ఎల్.ఓ లు మీ ఇంటికి వచ్చినప్పుడు, వారికి ఆధార్ కార్డు జిరాక్స్ కాపీని మరియు పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోను అందజేయాలి. ఈ ప్రక్రియకు సమయం తక్కువగా ఉన్నందున, గ్రామస్తులెవరూ నిర్లక్ష్యం వహించకుండా, బి.ఎల్.ఓలు అడిగిన వెంటనే పూర్తి వివరాలను అందించాలని సూచించారు.ఈ కార్యక్రమం ప్రభుత్వ పథకాల అమలుకు మరియు సమాచార సేకరణకు అత్యంత కీలకమని, కావున బాధ్యతాయుతమైన పౌరులుగా ప్రతి ఒక్కరూ సహకరించాలని తాసిల్దార్ కోరారు.

# అన్నదాన కార్యక్రమానికి విరాళం అందజేసిన మండవ చారిటబుల్ ట్రస్ట్



**జన సముద్రం న్యూస్, జూన్ 19 పల్నాడు జిల్లా ప్రతినిధి :** మండల కేంద్రమైన కారంపూడిలో లూథరన్ చర్చి ప్రతిష్ట రోజున అన్నదాన కార్యక్రమం చేయాలని దైవజనులు, సంఘ పెద్దలు, సంఘస్తులు నిర్ణయించుకొని అన్నదానానికి అయ్యే ఖర్చును మండవ చారిటబుల్ ట్రస్ట్ ని ఆశ్రయించగా మండవ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మండవ రవి తమ చారిటబుల్ ట్రస్ట్ బృందంతో కారంపూడిలోని లూథరన్ చర్చికి వెళ్ళగా లూథరన్ చర్చ్ సంఘ పెద్దలు ఘనంగా ఆహ్వానించారు. పెదనాంతరం లూథరన్ చర్చి ప్రతిష్ట రోజునా ప్రార్థనా మందిరంలో ప్రార్థించుచడానికి వచ్చిన క్రైస్తవులకు సుమారు 2000 మందికి అన్నదానం చేసేందుకు 22,500 వేల రూపాయలను సంఘ పెద్దల సమక్షంలో దైవజనులకు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా మండవ రవి మాట్లాడుతూ ప్రపంచాన్ని శాంతి మార్గంలో నడిపిస్తున్న క్రీస్తును ప్రార్థిస్తున్న ప్రార్థనా మందిరంలోని క్రైస్తవులకు భోజనా కార్యక్రమం కు తాను భాగస్వామి కావడం దైవాదిన్యమని అలాగే ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో నడుస్తూ సంతోషంగా జీవించాలని తెలిపారు. అలాగే లూథరన్ చర్చిలోకి అవసరమైన విద్యుత్ లైట్లను ఫ్యాన్లను మరియు అవసరమైన వస్తువులను అందజేస్తామని సంఘ పెద్దలు, సంఘస్తుల సమక్షంలో మాటిచ్చారు. తదినంతరం సంఘ పెద్దలు మాట్లాడుతూ మండవరివి మంచి హృదయంతో మండవ చారిటబుల్ ట్రస్ట్ పెట్టి అనేకమైన సేవా కార్యక్రమాలు నిర్వహించడం తమకు ఎంతో ఆనందాన్ని కలగజేస్తుందని అలాగే ఇప్పుడు ఉన్నటువంటి సమాజంలో నిస్వార్థంగా ఏమి ఆశించకుండా కులాలకు మతాలకు అతీతంగా అందర్నీ ఆదరిస్తూ ఎదుటివారికి సహాయం పడాలనే ఆలోచనతో మండవ రవి ముందుకు వస్తున్న విధానం సంతోషకరమైన విషయం అని ఆయనకు ఆ దేవదేవుని కృప కనికరం ఎప్పుడు మండవ చారిటబుల్ ట్రస్ట్ పై ఉంటుందని తెలిపారు.

లూథరన్ చర్చి దైవజనులు, సంఘ పెద్దలు, సంఘస్తులు, దుర్గి మండలం ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు దుర్గి మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఇంచార్జ్ అధ్యక్షుడు పులిమేల అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# విజయ సంకల్ప మహాసభకు భారీగా తరలి వెళ్ళిన కూటమి నేతలు



**మొగల్తూరు జూన్ 19 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనంజయ్**

రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల విజయవంతమైన పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం భీమవరంలో నిర్వహించిన విజయ సంకల్ప మహాసభకు నరసాపురం నియోజకవర్గం నుంచి ఎన్డీఏ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లాయి. ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, ఎమ్మెల్సీ ఎం.ఎ. షరీఫ్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

మొగల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలోని శ్రీ బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద నుంచి భారీ ర్యాలీగా బయలుదేరిన ఎన్డీఏ శ్రేణులు నినాదాలతో ప్రాంతాన్ని హోరెత్తించాయి. పార్టీ జెండాలు చేతబట్టి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ భీమవరం పెద అమీరంలోని రాధాకృష్ణ కన్వెన్షన్ హాల్ వద్ద ఏర్పాటు చేసిన విజయ సంకల్ప మహాసభకు చేరుకున్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. మహాసభలో ప్రభుత్వ రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఎన్డీఏ భాగస్వామ్య పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడివాడలో ఘనంగా కూటమి ప్రభుత్వ '2 ఏళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమ' కార్యక్రమం

**- వినూత్నంగా సభ నిర్వహణ....వేలాది మంది ప్రజల హాజరు.**

**- ప్రసంగాలు తగ్గించి, ప్రజా సమస్యలపై అధికారులతో ముఖాముఖి చర్చ పెట్టిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.**

**- గుడివాడకు రానున్న కేంద్ర ప్రాజెక్టులు ప్రకటించిన ఎంపీ వల్లభనేని బాలసౌరీ**

**- సభాముఖంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పిన...సీఎం సహాయనిధి,అమ్మఒడి, పీ4 లబ్ధిదారులు కృతజ్ఞతలు.**

**- ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీపై రైతుల హర్షం.**

**- సమన్వయంతో ముందుకు సాగుతూ గుడివాడ అభివృద్ధికి నిధులు సాధిస్తున్నాం: ఎంపీ, ఎమ్మెల్యే**

**- మంచి సంకల్పంతో అందరం జవాబు దారిగా ఉండేలా... నేడు కార్యక్రమం నిర్వహించాం: ఎమ్మెల్యే రాము**

**- వ్యక్తిగత విమర్శలతో ఉపయోగం ఉండదు... జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యక్షంగా చూపిస్తున్నా**

**- కేంద్ర నిధులతో గుడివాడలో అభివృద్ధి పనులు చేస్తున్నాం: ఎంపీ వల్లభనేని బాలసౌరీ**

**- గుడివాడ అభివృద్ధికి ఎమ్మెల్యే రాము నిరంతరం నన్ను సంప్రదిస్తున్నారు: ఎంపీ**

**- కూటమి భాగస్వామంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తాం.**



**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజవర్గం ప్రతినిధి. సుబ్రహ్మణ్యం. జూన్.19.**

గుడివాడ అభివృద్ధి కోసం రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నిధులను సమన్వయంతో ముందుకు సాగుతూ సాధించుకోస్తున్నామని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలసౌరి, గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగాపనిచేస్తున్నామనినాయకులు ఉద్ఘాటించారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గుడివాడ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో 'రాష్ట్రంలో 2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయిలో

వినూత్నంగా జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

ముందుగా కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే రాముకు ప్రజలు, కూటమి శ్రేణులు అభివాదాలు చేస్తూ ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కూటమి నేతలు వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

సభలో మాట్లాడిన ఆర్డీవో బాలసుబ్రమణ్యం, కమిషనర్ సింహాద్రి మనోహర్ ముందు ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే రాము తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను అధికారులు వివరించారు.

సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీ వల్లభనేని బాలసౌరి ప్రసంగం అనంతరం, కేంద్ర పరిధిలో ఉన్న పథకాలు ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే రాము విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే విజ్ఞప్తికి స్పందించిన ఎంపీ బాలసౌరి మాట్లాడుతూ జిల్లాలో 500 కోట్లతో మహిళలు, చిరు వ్యాపారులకు రుణాలు వచ్చేలా అవుట్ రిచ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని ఈ పథకం తో పాటుగా, ఇతర కేంద్ర పథకాలపై అవగాహన సమావేశాలు నిర్వహిస్తామని చెప్పారు.

ఉమ్మడి కృష్ణా జిల్లాలో త్రాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టే ప్రాజెక్టు వివరాలను ఎమ్మెల్యే రాము అడగగా.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఉమ్మడి కృష్ణా జిల్లాలో చేపడుతున్న మెగా ప్రాజెక్టు వివరాలను వెల్లడించారు.

సభలో ప్రసంగాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా రెండేళ్లలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, నియోజకవర్గంలో పరిష్కారమైన సమస్యలపై ఎమ్మెల్యే రాము ప్రాధాన్యత ఇవ్వడంతో సభలో పాల్గొన్న ప్రజలు చప్పట్లతో ప్రాంగణం అంతా మార్మోగించారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి, అమ్మ ఒడి, తదితర ప్రభుత్వ పథకాలు, పి4 ద్వారా లబ్ధి పొందిన మహిళలు లబ్ధిదారులు సభలో మాట్లాడుతూ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా జరిగిన సభలో బందరు పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన విజయవంతంగా పూర్తి చేసుకుని మూడవ సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

గుడివాడ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే రాము నిరంతరం తనను సంప్రదిస్తారని చెప్పారు. గుడివాడ కంకిపాడు గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మిస్తామని, 22 కోట్ల కేంద్ర నిధులతో గుడివాడ మెయిన్ రోడ్ల అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభం అవుతాయని, ఇప్పటికే డి. పి. ఆర్. సిద్ధమైందని తెలిపారు.

340 కోట్ల కేంద్ర ప్రభుత్వ నిధులతో రైల్వే గేట్లపై ఫ్లైఓవర్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, హైవే రోడ్డు పూర్తి కానుందని చెప్పారు. కోటిన్నర కోట్ల సి ఎస్ ఆర్. నిధులతో ప్రభుత్వ హాస్పటల్‌లో సిటీ స్కాన్ అందుబాటులోకి రానుందన్నారు.

మూడో ఏటలో కూటమి పాలనలో వీబీ జీ రామ్‌జీ పథకం ద్వారా రాష్ట్రంలో గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతాయని, పల్లెల సమస్యలతో పాటుగా రైతాంగం సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

కేంద్రం నుంచి రావాల్సిన నిధులను సాధించుకు రావడంలో ఎమ్మెల్యే రాముతో కలిసి తాను శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నామని చెప్పారు. గుడివాడలో కేంద్రీయ విద్యాలయం తెచ్చేందుకు తాను, రాము మా వంతు కృషి చేస్తున్నామని తెలిపారు.

ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడేలా ఈ సభను వినూత్నంగా నిర్వహిస్తున్నామని, ప్రజలకు జవాబుదారులుగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నామని చెప్పారు.

ప్రజలకు ఏం కావాలి, ఏది అవసరమో అది అందిస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన చేస్తూ ముందుకు పోతుందన్నారు. గతంలో మాదిరి ట్యాంకుల్లో కాకుండా, కూటమి ప్రభుత్వంలో ఇంటింటికి కుళాయిల ద్వారా త్రాగునీరు అందిస్తున్నామన్నారు.

గ్రామాల్లో త్రాగునీటి వ్యవస్థపై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. 46 గ్రామాల్లో త్రాగునీటి సమస్య పరిష్కరించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు చెబుతున్నానన్నారు.

కూటమి ప్రభుత్వ పాలనలో ఎంతో మార్పు వచ్చిందని, ప్రజల్లో, అధికారుల్లో మార్పులు స్పష్టంగా చూస్తున్నామని, అందరూ బాధ్యతగా పనిచేస్తున్నారని చెప్పారు. ఎప్పుడూ లేనంత సంక్షేమాన్ని ఇప్పుడు చూస్తున్నామన్నారు.

ఒక్క గుడివాడలోనే ప్రతినెల 27,343 మందికి 13.93 కోట్ల పెన్షన్లు ప్రతినెల ఒకటో తారీఖున అందిస్తున్నామని చెప్పారు. ప్రజలకు ఏం అవసరమో సీఎం చంద్రబాబు అందిస్తున్నారని, అర్హులైన ప్రతి తల్లిదండ్రులకు తల్లికి వందనం అందిస్తున్నామన్నారు.

అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు మేలు జరుగుతోందని, నియోజకవర్గంలో 55 లక్షల మంది ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణాలు చేశారని చెప్పారు. గుడివాడలో రికార్డు స్థాయిలో 6 కోట్ల 35 లక్షల సీఎం సహాయ నిధి అందించినట్లు వెల్లడించారు.

గత ప్రభుత్వం రాష్ట్రంలో వ్యవస్థలను నాశనం చేయడమే కాకుండా, అనేక కేంద్ర పథకాల నిధులను పక్కదారి పట్టించిందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ప్రజలతోనే ఉంటూ, ప్రజలకు ఏది అవసరమో అది చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తున్నామని చెప్పారు.

గుడివాడ నియోజకవర్గంలో అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అభివృద్ధి పనులకు అవంతరాలు తలెత్తకుండా స్వయంగా పర్యవేక్షిస్తున్నానన్నారు. రాష్ట్రంలో ఏ విధంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయో గుడివాడలో కూడా అదే విధంగా జరుగుతున్నాయని ఉద్ఘాటించారు.

అరాచకాలు చేయడానికి వైసీపీ ఎదురుచూస్తోందని, వారి గొడ్డలి మాటలను లెక్కచేయమని చెప్పారు.

కూటమి పార్టీల నాయకులు మాట్లాడుతూ ఆక్వా రైతాంగానికి ఎంతో ప్రోత్సాహం ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సబ్సిడీ ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతాంగ సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని కొనియాడారు.

రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై కూటమి పార్టీల నాయకులు మాట్లాడారు. గుడివాడ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతి వ్యక్తికి అభివృద్ధి పనులు జరుగుతుంటే కొన్ని శక్తులు ఉద్దేశపూర్వకంగా ప్రజలకు అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

సభలో మాట్లాడిన అధికారులు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.

కూటమి రెండేళ్ల వేడుకల్లో కృష్ణ జిల్లా టిడిపి అధ్యక్షుడు విరంకి గురుమూర్తి, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, బిజెపి నాయకులు ఆక్వా కార్పొరేషన్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజా బాబు,గుడివాడ, గుడ్లవల్లేరు మార్కెట్ యార్డ్ చైర్మన్లు చాట్రగడ్డ రవికుమార్,పొట్లూరి రవి, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కార్పొరేషన్ డైరెక్టర్లు సాయన పుష్పవతి, మజ్జాడ నాగరాజు,గోకవరపు సునీల్,సీనియర్ టిడిపి నేతలు డాక్టర్ గోర్జి సత్యనారాయణ, లింగం ప్రసాద్, పిన్నమనేని బాబ్జి, గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు పంద్రాజు సాంబయ్య, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, పోలవరపు వెంకట్రావు, సందు పవన్,బిజెపి జిల్లా నాయకులు అంగడాల సతీష్, సూరే లక్ష్మీనారాయణ గాంధీ,గుడివాడ అధ్యక్షుడు ఆర్కే, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస్, సాయన రాజేష్,గుడ్లవల్లేరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు తోట చిన్నారి, కూటమి పార్టీల నాయకులు తారక రామారావు,శ్రీనివాసరావు, పేర్ని జగన్, కొదమల గంగాధర్ రావు, యార్లగడ్డ సుధారాణి, గొర్ల శ్రీలక్ష్మి, మాదాల సునీత, తూము పద్మజ, తాతినేని మురళి, ఉప్పల వెంకటేశ్వరరావు, తోకల క్రాంతి, వీరవరపు వంశీకృష్ణ, మాదాల సురేష్, సయ్యద్ జబిన్, నేరుసు కాశి,పి. శ్రీనివాసరావు, కొడాలి రామరాజు, వల్లభనేని సుబ్బారావు,కంచర్ల సుధాకర్, వేమూరి శ్రీనాథ్,నియోజకవర్గ పరిధిలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండలాల తాసిల్దారులు లు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, కూటమి పార్టీల శ్రేణులు పాల్గొన్నారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL / 2021 / 16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb / janasamudram